



# రాయల్ జర్నలిజం

ద్విభాషా దినపత్రిక

ROYAL JOURNALISM

RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 11 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | 21 ఆదివారం ఏప్రియల్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE -11 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 21 SUNDAY APRIL 2024 | PAGES : 8 | Rs :2-00


## కేజీఎఫ్-3 చూడాలంటే సర్వేపల్లికి రావాలి: చంద్రబాబు

సర్వేపల్లి: జగన్ పాలనలో కుంభకోణాలు తప్ప ఏమీ లేదని తెదేపా అధినేత చంద్రబాబు విమర్శించారు. సర్వేపల్లి నియోజకవర్గం పొదలకూరులో నిర్వహించిన ప్రజాగళం సభలో ఆయన ప్రసంగించారు.ఐదుగురు అవినీతి పరులు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. జగన్, విజయసాయి, పెద్దిరెడ్డి, సజ్జల, సుబ్బారెడ్డి దోచుకుంటుంటే ఆరో వ్యక్తి కాకాణి దోపిడీ యథేచ్ఛగా జరుగుతోందన్నారు.“ ఎండల బాదుడు కంటే వైకాపా బాదుడే ఎక్కువ. రాజకీయ వేడి ముందు వేసవి వేడి కొట్టుకుపోతోంది. మే 13న వైకాపా మాడి మసై పోతుంది. రాష్ట్రంలో ఆ పార్టీ గెలిచే పరిస్థితి లేదు. అహంకార ప్రభుత్వం కూలిపోవాలి. కేజీఎఫ్ -1, కేజీఎఫ్-2 చూడాలంటే కోలార్ పోవాలి. కేజీఎఫ్-3 చూడాలంటే సర్వేపల్లికి రావాలి. కాకాణి దోచిన వనరులే ఆయన్ను రాజకీయ సమాధి చేస్తాయి. మైనింగ్ మాఫియాతో కొండలు, గుట్టలు ఏమీ మిగల్లేదు. క్వార్ట్జ్‌లో రూ.4,500 కోట్ల కుంభకోణం జరిగింది. విద్యాశాఖకు జగన్ తెగులు పట్టించారు. విద్యావ్యవస్థ భ్రష్టుపట్టే పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలో క్లాస్ వార్ కాదు.. క్యాష్ వార్ నడుస్తోంది. రాష్ట్రంలో డబ్బంతా తాడేపల్లి ప్యాలెస్‌కు వెళ్తోంది. రూ.కోట్లు



ఖర్చు పెట్టి జగన్ ఊరికో ప్యాలెస్ నిర్మించుకున్నారు. తెదేపా వచ్చాక పేదలకు ఉచితంగా టిడ్కో ఇళ్లు ఇస్తాం. వాలంటీర్లు ఎన్నికల్లో భాగస్వామ్యం కావొద్దని ఈసీ చెప్పింది. సచివాలయ సిబ్బందితో పింఛన్లు పంపిణీ చేయవచ్చు.. అలా చేయకుండా వృద్ధులను ఎండలో తిప్పి ఇబ్బంది పెట్టారు. పెంచిన పింఛన్లు ఏప్రిల్ నుంచి ఇంటి వద్దే ఇస్తాం. దివ్యాంగులకు నెలకు రూ.6వేలు పింఛను ఇస్తాం. గొడ్డలి వేటు, కోడికత్తి, గులకరాయి డ్రామాలు ఆడుతున్నారు. గులకరాయి వేయించి హత్యాయత్నం చేశానని చెబుతున్నారు. చెప్పిన అబద్ధం చెప్పకుండా మళ్లీ మళ్లీ చెబుతున్నారు” అని చంద్రబాబు ధ్వజమెత్తారు.

**జగన్ పాలనలో ఎక్కడ చూసినా.. కుంభకోణాలే: చంద్రబాబు**

ఆడపిల్లలను చదివించి నైపుణ్యం పెంచితే ప్రపంచాన్ని శాసించేస్థాయికి ఎదుగుతారని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. సంపద సృష్టించడం తెలిసిన పార్టీ తెదేపా అని పేర్కొన్నారు.గూడూరులో మహిళలతో చంద్రబాబు ముఖాముఖి నిర్వహించారు.“ప్రపంచంలో తెలుగు జాతి నంబర్ వన్‌గా ఉండాలన్నదే నా కోరిక. అందరినీ మోసం చేసి ఒక్కడే ఉండాలనుకునే వ్యక్తి జగన్. రాష్ట్రంలో జగన్ పాలనలో ఎక్కడ చూసినా.. కుంభకోణాలే. సృష్టించిన సంపదను పేదవారికి ఇవ్వకుండా దోచుకుంటున్నారు. రాష్ట్రంలో పేదరికాన్ని సున్నా చేయడమే నా జీవిత ఆశయం. మహిళల్లో చాలా చైతన్యం ఉంది. మహిళా సంఘాలకు సున్నా వడ్డీ రుణాలు ఇచ్చాం. వారికి విద్యా సంస్థలు, ఉద్యోగాల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించాం. గతంలో దీపం కింద వంట గ్యాస్ ఇస్తే దాన్ని ఆర్పేశారు” అని చంద్రబాబు అన్నారు.

## పవన్ కళ్యాణ్ ఊపిరితిత్తుల్లో నిమ్ము- అభిమానులకు జనసేన కీలక సూచన..



అమరావతి: ఏపీలో ఎన్నికల వేళ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చురుగ్గా ప్రచారంలో పాల్గొంటున్నారు. ఓవైపు తాను పోటీ చేస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో ప్రచారం చేసుకుంటూనే, మరోవైపు కూటమి తరఫున చంద్రబాబుతో కలిసి బహిరంగ సభల్లో పాల్గొంటున్నారు.అదే సమయంలో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. పవన్ కు ఊపిరితిత్తుల్లో నిమ్ము చేరడంతో తరచూ పవన్ జ్వరంతో బాధపడుతున్నారు.తరచూ జ్వరం వస్తుండటంతో పవన్ కళ్యాణ్ ప్రచారం, పర్యటనలపై తీవ్ర ప్రభావం పడుతోంది. అసలే ఎన్నికల సమయం కావడంతో ప్రచారం వదిలి విశ్రాంతి తీసుకునే పరిస్థితి కూడా ఉండటం లేదు. దీంతో జనసేన పార్టీ ఇవాళ తమ పార్టీ శ్రేణులు, నేతలు, పవన్ అభిమానులకు ఓ కీలక సూచన చేసింది. పవన్ వద్దకు వచ్చే వారు భారీ పూలదండలు తీసుకురావొద్దని సూచించింది. అలాగే క్రేన్ లో గజమాలలు కూడా ఏర్పాటు చేయొద్దని కోరింది.పవన్ కళ్యాణ్ విజయభేరీ యాత్ర నేటి నుంచి నిరాటంకంగా కొనసాగుతుందని,రికరెంట్ ఇన్ఫ్లుయంజా కారణంగా ఊపిరితిత్తుల్లో నిమ్ముజేరి రోజూ ఏదో ఒక సమయంలో జ్వరంతో ఆయన బాధపడుతున్నారని జనసేన పార్టీ ఓ ప్రకటనలో తెలిపింది.పవన్ వద్దకు వచ్చే వారు కరచాలనాలు, ఫోటోల కోసం ఒత్తిడి చేయవద్దని పార్టీ కోరింది. పూలు జల్లినప్పుడు నేరుగా ఆయన ముఖం మీద పడకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా కూడా జనసేన నాయకులు, వీర మహిళలు, జనసైనికులు, అభిమానులకు సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నట్లు ఓ ప్రకటనలో తెలిపింది.

## మీ హయాంలోనే ఈడీ, సీబీఐ: కాంగ్రెస్‌కు కేంద్రమంత్రి కౌంటర్



దిల్లీ: కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఈడీ, సీబీఐలను మోదీ సర్కార్ తమపై ప్రయోగిస్తోందని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపై న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ స్పందించారు.వీటిని కాంగ్రెస్ హయాంలోనే ప్రవేశపెట్టినట్లు గుర్తు చేసిన ఆయన ఆ పార్టీపై విమర్శలు గుప్పించారు. ఇటీవల ప్రవేశపెట్టిన భారతీయ న్యాయసంహిత చట్టాలపై నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న మేఘ్వాల్ ఈ వ్యాఖ్యలు చేశారు.“కేంద్ర దర్యాప్తు సంస్థలను తమపై ప్రయోగిస్తోందంటూ భాజపాపై ప్రతిపక్షాలు ఆరోపించడం నాకు ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. నిజానికి మీరు (కాంగ్రెస్‌ను ఉద్దేశిస్తూ) అధికారంలో ఉన్నప్పుడే వీటి ఏర్పాటు జరిగింది కదా. అప్పటినుంచే అవి పనిచేస్తున్నాయి. దీనిపై మీరు ఎందుకు చింతిస్తున్నారు. చట్టం ప్రకారమే చర్యలు అమలవుతాయి. కేంద్రంపై ప్రతిపక్షాలు చేస్తున్న ఈ అసత్య ప్రచారాలు ఎన్నికల వేళ చర్చనీయాంశంగా మారుతున్నాయి” అని మేఘ్వాల్ కాంగ్రెస్‌కు కౌంటర్ ఇచ్చారు.నూతన క్రిమినల్ చట్టాలపై ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ సహా పలువురు న్యాయమూర్తులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వీరితో పాటు ఈడీ చీఫ్ రాహుల్ నవీన్, సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్ హాజరయ్యారు.

## ఫలితాలు రాకుండా ఎలా చెప్తారు?.. మోదీ వ్యాఖ్యలపై ప్రియాంక గాంధీ



త్రిశ్శూర్: సార్వత్రిక ఎన్నికల తొలి దశ పోలింగ్‌లో ఓటర్లు కాంగ్రెస్ పార్టీని, ఇండియా కూటమిని తిరస్కరించారంటూ ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ స్పందించారు.ఫలితాలు రాకుండా ఫలానా పార్టీని ఓటర్లు తిరస్కరించారంటూ ఎలా చెప్తారని ప్రశ్నించారు. కేరళలో నిర్వహించిన ఎన్నికల ప్రచారం సందర్భంగా ఆమె దీనిపై మాట్లాడారు.తొలి దశ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం 21 రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల పరిధిలోని 102 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరిగిన సంగతి తెలిసిందే. ఇందులో పెద్దసంఖ్యలో ఓటర్లు ఎన్డీయే కూటమికి ఓటేశారని, విపక్షాలను తిరస్కరించారని పేర్కొన్నారు. దీనిపై ప్రియాంక స్పందిస్తూ.. ఫలితాలు రాకుండా ఆయనకు ఎలా తెలుసన్నారు. ఈసారి 400 సీట్లు వస్తాయని ఆ పార్టీ అతివిశ్వాసంతో ఉందన్నారు. తాను ఎక్కడికెళ్లినా అక్కడి ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, అది కచ్చితంగా జరిగి తీరుతుందన్నారు.కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రజల ఇష్టాయిష్టాలతో సంబంధం లేకుండా ప్రజాస్వామ్య పద్ధతులను కాలరాసి చట్టాలు చేస్తోందని ప్రియాంక గాంధీ విమర్శించారు. తమ ప్రీతిపాత్రులైన మిత్రుల ప్రయోజనాల కోసం చట్టాలను రూపొందిస్తూ.. సామాన్యులను నిరుద్యోగం, పేదరికంలో నెడుతోందని ఆరోపించారు. చైనా దురాక్రమణపై లద్దాఖ్‌లో ఆందోళనలు చేస్తుంటే కేంద్రం మౌనంగా ఉందని విమర్శించారు. ఉత్తర్‌ప్రదేశ్ రాయ్‌బరేలీ నుంచి పోటీ చేస్తారా? అని విలేకరులు అడిగినప్పుడు ‘కొన్ని రోజులు ఆగండి మీకే తెలుస్తుంది’ అంటూ సమాధానం ఇచ్చారు.

## మహిళలను ఆదుకునేందుకే సూపర్ -6 పథకాలు: నారా బ్రాహ్మణి




మంగళగిరి: రాష్ట్ర ప్రజల కోసం తెదేపా అధినేత చంద్రబాబు రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తారని, ఈ విషయంలో ఆయనకు ఎవరూ సాటిరారని నారా బ్రాహ్మణి అన్నారు.మంగళగిరి నియోజకవర్గంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా యర్రబాలెం సంధ్య స్పైసెస్ కంపెనీని సందర్శించి కూలీలతో మాట్లాడారు.“మహిళా సాధికారిత, ఆర్థిక స్వావలంబన కోసం చంద్రబాబు, లోకేశ్ నిరంతరం పరితపిస్తారు. డ్వాక్రా సంఘాల్లో ప్రస్తుతం కోటి మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. డ్వాక్రా గ్రూపులు ఈ స్థాయికి చేరాయంటే అందుకు చంద్రబాబే కారణం. ఉమ్మడి రాష్ట్రంలో మొట్ట మొదటి మహిళా స్పీకర్‌గా ప్రతిభా భారతికి అవకాశం ఇచ్చింది ఆయనే. ఆర్థిక ఇబ్బందులు మహిళ విద్యకు అడ్డంకి కాకూడదన్న ఉద్దేశంతో ఇటీవల ‘కలలకు రెక్కలు’ కార్యక్రమం ప్రకటించారు. దీని ద్వారా ఎంత పెద్ద చదువుకైనా బ్యాంకుల ద్వారా వడ్డీలేని రుణం లభిస్తుంది. ఉమ్మడి ఏపీలో పెద్ద ఎత్తున ఇంజినీరింగ్ కళాశాలలు, ప్రొఫెషనల్ కోర్సుల ఏర్పాటు ద్వారా యువతకు ఉపాధి కల్పించారు. పేద ప్రజలకు కష్టాల నుంచి ఉపశమనం కలిగించేందుకే సూపర్-6 పథకాలను ప్రకటించారు. మహిళల ఆదాయాన్ని పెంచి వారికి ఆర్థికంగా చేయూత అందించాలని నారా లోకేష్ మంగళగిరిలో స్త్రీశక్తి పథకాన్ని అమలుచేస్తున్నారు. మంగళగిరి ప్రజల కోసం సొంత నిధులతో 29 సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో మీరంతా ఆయనను ఆశీర్వదిస్తే మరింత మెరుగైన సంక్షేమ కార్యక్రమాలను పేదలకు అందిస్తారు” అని బ్రాహ్మణి తెలిపారు.

**అన్నా క్యాంటీన్లు ఎత్తేసి మా పొట్టగొట్టారు..**


“గతంలో అన్నా క్యాంటీన్ ద్వారా రూ.5తో మా ఆకలి తీరేది. జగన్ ప్రభుత్వం వచ్చాక క్యాంటీన్లు ఎత్తేసి మా పొట్టగొట్టారు. గ్రామంలో పబ్లిక్ టాయిలెట్లు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. రోడ్లన్నీ అధ్వానంగా మారడంతో అవస్థలు పడుతున్నాం. గత ఐదేళ్లుగా నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. విద్యుత్ బిల్లులు రెట్టింపయ్యాయి. చాలీ చాలని ఆదాయంతో ఇంటిల్లిపాది పనిచేసినా ఇల్లు గడవడం కష్టంగా ఉంది. గతంలో రాజధాని పనులు జరిగే సమయంలో మా కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉండేది. వైకాపా వచ్చాక రాజధాని పనులు నిలిపివేయడం, కౌలు కూడా ఇవ్వకపోవడంతో రైతులు సైతం కూలీ పనులకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది” అని బ్రాహ్మణి ఎదుట మహిళా కూలీలు వాపోయారు. మీ అందరికీ అండగా నిలిచేందుకే సూపర్-6 పథకాలను ప్రకటించారని బ్రాహ్మణి తెలిపారు. కూటమి అధికారంలోకి రాగానే అన్నా క్యాంటీన్లు పునరుద్ధరించి పేదల ఆకలి తీరుస్తామన్నారు. లోకేశ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే.. నియోజకవర్గంలోని అన్ని సమస్యలు పరిష్కరిస్తారని భరోసా ఇచ్చారు.

## ఏపీలో 22న పదోతరగతి ఫలితాలు



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో పదోతరగతి ఫలితాల విడుదలకు ముహూర్తం ఖరారైంది. ఏప్రిల్ 22న ఉదయం 11గంటలకు విజయవాడలో విడుదల చేయనున్నారు. ఫలితాలను పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేశ్‌కుమార్ ప్రకటిస్తారని డైరెక్టర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ శనివారం ఓ ప్రకటనలో తెలిపింది .మార్చి 18 నుంచి 30వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. పది పరీక్షలకు దాదాపు 6.3లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు.

## వాహన తనిఖీలు ముమ్మరం



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఏప్రిల్ 20 : ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఎస్.ఎస్.టి బృందాలను ఆదేశించారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా నగదు, మద్యం, ఇతర వస్తువుల అక్రమ రవాణాను అరికట్టడానికి చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారి 216 పై ఏర్పాటు చేసిన ఎస్.ఎస్.టి చెక్ పోస్ట్, నిజాంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని పసుమర్తి వారి పాలెం లోని అల్లూరి లాకులు వద్ద ఏర్పాటు చేసిన ఎస్.ఎస్.టి చెక్ పోస్ట్ లను జిల్లా ఎస్పీ గారు శనివారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎస్.ఎస్.టి బృందాలు నిర్వహిస్తున్న వాహన తనిఖీలను జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించారు. సార్వత్రిక ఎన్నికలలో అభ్యర్థులు నగదు, మద్యం, బహుమతులు, ఇతర వస్తువులను ఆశగా చూపి ప్రజలను ప్రలోభాలకు గురి చేసే అవకాశం ఉంటుంది కనుక చెక్ పోస్ట్ లలో వాహన తనిఖీలు నిర్వహించే సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి, అక్రమంగా తరలించే నగదు, మద్యం, ఇతర వస్తువులను కట్టడి చేయాలన్నారు. తనిఖీ చేసిన వాహనాల యొక్క వివరాలను రికార్డులలో నమోదు చేసుకోవాలని సూచించారు. వాహన తనిఖీలు నిర్వహించేటప్పుడు తప్పనిసరిగా వీడియోగ్రఫీ చేయించాలన్నారు. సరైన పత్రాలు లేకుండా రూ.50,000/- కంటే ఎక్కువ నగదు ఎవరైనా తరలిస్తూ ఉంటే వాటిని సీజ్ చేసి సంబంధిత అధికారులకు అప్పగించాలని సూచించారు. చెక్ పోస్ట్ లలో విధులు నిర్వహించే సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్ళేటప్పుడు రూ.50 వేలకు మించి నగదు, పరిమితికి మించిన నగలు తీసుకువెళ్ల వద్దని, ఒకవేళ అత్యవసర వైద్యం, కళాశాలల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్లు, ఇతర అవసరాలకు పెద్ద మొత్తంలో నగదు తీసుకువెళ్ళవలసి వస్తే వాటికి సంబంధించిన ఆధారాలు, ధ్రువీకరణ పత్రాలను అధికారులకు చూపించాలన్నారు. చెక్ పోస్ట్ ల వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ వాటి వివరాలను నమోదు చేసుకోవడం జరుగుతుందన్నారు. కనుక ప్రజలు ఎన్నికల నియమావళిని పాటిస్తూ వాహన తనిఖీలు చేస్తున్న పోలీస్ సిబ్బందికి సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో రేపల్లె డిఎస్పి టి.మురళీకృష్ణ, రేపల్లె రూరల్ సీఐ మల్లికార్జున, ఎస్.ఎస్.టి టీమ్, ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రార్థనా స్థలాలు, శ్మశానాలనూ వైకాపా వదల్లేదు: నారా భువనేశ్వరి



కుప్పం: ప్రార్థనా స్థలాలతో పాటు శ్మశానాలనూ వైకాపా వదల్లేదని తెదేపా అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఆరోపించారు. కుప్పంలో ముస్లిం మహిళలతో నిర్వహించిన ముఖాముఖిలో ఆమె మాట్లాడారు.“80 శాతం వక్ఫ్ భూములను వైకాపా ఆక్రమించుకుంది. భూములు కనిపిస్తే కబ్జా చేయడమే పనిగా పెట్టుకుంది. ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన హామీలేవీ జగన్ నెరవేర్చలేదు. సచివాలయంతో పాటు అన్నీ తాకట్టు పెట్టేసి డబ్బు లాగుతున్నారు.తెదేపా కార్యకర్తలను బెదిరించారు.. చాలా మందిని వేధించారు. అవినీతిని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టారు. ఉచిత విద్యుత్ పథకంలో భాగంగా మైనారిటీలకు 50 నుంచి 100 యూనిట్లకు పెంచింది తెదేపానే. విభజన తర్వాత ఏపీ అభివృద్ధి చెందాలని చంద్రబాబు ఐదేళ్లు కష్టపడ్డారు. రాష్ట్రాభివృద్ధికి రాత్రింబవళ్లు కృషి చేశారు. మహిళలకు భద్రత కల్పించే ప్రభుత్వం మాకు కావాలి” అని నారా భువనేశ్వరి అన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM


# ఎడిటోరియల్

## ప్రమాదపుటంచున...

ఇప్పటి దాకా ముసుగులో గుద్దులాటగా ఉన్న వ్యవహారం బట్టబయలైంది. ఏప్రిల్ 13 రాత్రి ఇజ్రాయెల్‌పై ఇరాన్ పెద్దయెత్తున సాగించిన డ్రోన్, క్షిపణి దాడితో ఆ రెండు దేశాల మధ్య నాలుగు దశాబ్దాల పైగా లోలోపల సాగుతున్న కుమ్ములాట బయటపడింది. ముందుగా ఏప్రిల్ 1న సిరియా రాజధాని డెమాస్కస్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయంపై ఇజ్రాయెల్ జరిపిన దాడి, ఒక జనరల్ సహా పలువురు సైనికాధికారుల మృతితో అగ్గి రాజుకుంది. ప్రతీకారంగా గత శనివారం ఇరాన్ పంజా విసరడంతో వ్యవహారం ముదిరింది. యుద్ధం ఊసెత్తకపోయినా దెబ్బకు దెబ్బగా టెహరాన్‌పై తగిన చర్య చేపడుతామంటోంది టెల్ అవీవ్. అసలే అస్థిరతలో మునిగిన పశ్చిమాసియా ఈ శరవేగ పరిణామాలు, వ్యాఖ్యలతో ఏ క్షణమైనా పూర్తిస్థాయి యుద్ధంలో చిక్కుకుపోవచ్చు. చాలాకాలంగా ఇరాన్ తన వ్యూహాత్మక లక్ష్యాలకై పరోక్ష సహకారం అందిస్తూ ప్రాంతీయ తీవ్రవాద సంస్థలను ఇజ్రాయెల్ పౌరులపైన, వివిధ దేశాల్లోని ఇజ్రాయెల్ ఆస్తులపైన ప్రయోగిస్తూ వచ్చింది. అయితే, ఇజ్రాయెల్‌తో ఎన్నడూ నేరుగా ఘర్షణకు దిగలేదు. తెర వెనుక నుంచి తాను చేసినవి ఒప్పుకోనూ లేదు. ఇజ్రాయెల్‌దీ అదే పంథా. మూడేళ్ళ క్రితం ఇరాన్‌కు చెందిన ముగ్గురు అణుశాస్త్రవేత్తల హత్యలో తన పాత్రను ఆ దేశమూ అంగీకరించ లేదు, అలాగని ఖండించనూ లేదు. ఈ పరిస్థితుల్లో గత ఏడాది అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడులతో గాజా భూఖండం సంక్షోభంలో పడింది. సదరు హమాస్ దాడుల వెనుక ఇరాన్ పాత్ర గురించి కథలు కథలుంటే, అదే అదనుగా పాలెస్తీనీయుల గాజాను ఇజ్రాయెల్ సమూలంగా ధ్వంసం చేసేసింది. ఐరాస సహా ఎవరెన్ని చెప్పినా నెలల తరబడి ఇజ్రాయెల్ ఆగలేదు, గాజాపై దాడులు ఆపనూ లేదు. ఈ నేపథ్యం నుంచి తాజా ఘటనల్ని చూడాలి. చివరకిప్పుడు ఇరాన్ నేరుగా తన గడ్డ మీద నుంచే ఇజ్రాయెల్‌పై దాడికి దిగింది. కొన్ని దశాబ్దాలుగా పశ్చిమాసియాలో ఎన్నడూ లేనంతటి ఉద్రిక్తతను పెంచింది. ఇరాన్ ప్రయోగించిన 360 క్షిపణుల్లో చాలావాటిని అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జోర్డాన్‌ల సహకారంతో ఇజ్రాయెల్ నిలువరించగలిగింది. రాయబార కార్యాలయంపై దాడికి ప్రతిగా స్వీయ రక్షణ కోసమే తాము దాడి చేశామనీ, విషయం ఇంతటితో ముగిసిందనీ ఇరాన్ అంటోంది. ఇక, క్షిపణి దాడిని సమర్థంగా అడ్డుకున్నందున సంయమనం పాటించి, పరిస్థితి ప్రాంతీయ యుద్ధానికి దారి తీయకుండా చూడాలని అమెరికా సహా ఇతర మిత్రదేశాలు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూను అభ్యర్థిస్తున్నాయి. ఇజ్రాయెల్ సరేనన్నట్టు ఉంటూనే, ఇరాన్‌కు తగిన బదులిస్తామంటోంది. ఏమైనా ఇరాన్, ఇజ్రాయెల్‌లు దేనికది మధ్యప్రాచ్యంలో తమదే పై చేయి అని చూపేందుకు యత్నిస్తున్నాయి. అందులో భాగమే రెండు దేశాలూ ఇప్పుడు దాదాపు నేరుగా కయ్యానికి దిగడం! పశ్చిమాసియాలో పరిస్థితికి ఇరు దేశాల బాధ్యతా ఉంది. ఇజ్రాయెల్ నిస్సిగ్గుగా పాలెస్తీనా భూభాగాల్ని బలవంతాన దిగ్బంధించి, కథ నడుపుతుంటే ప్రపంచపు పెద్దన్నలెవరూ ఎన్నో ఏళ్ళుగా పెదవి విప్పలేదు. పట్టించుకోకుండా వదిలేశారు. నిరుడు హమాస్ దాడితో ఇజ్రాయెల్ అహం దెబ్బ తిని, గాజాలో సామూహిక ఊచకోతకు దిగినప్పుడూ అమెరికా సహా ఎవరూ దాన్ని ఆపలేక పోయారు. ఇరాన్ సంగతికొస్తే, అదీ ఇష్టానుసారం వ్యవహరించింది. హెజ్బుల్లా, హమాస్, హౌతీల లాంటివన్నీ అది పరోక్షంగా పోషిస్తున్న పాములే. కొన్నేళ్ళుగా ఇరాక్, లెబనాన్, సిరియా, యెమన్ లలో ఇరాన్ పరోక్ష సహకారంతో నడుస్తున్న ప్రాంతీయ తీవ్ర వాద మూకలను నిలువరించడమే ఇజ్రాయెల్, అమెరికాల పని అయింది. వెరసి, ఇరాన్, ఇజ్రాయెల్‌ల తప్పిదాలు, స్వార్థంతో పక్కన చేరిన దేశాలతో పశ్చిమాసియా చిక్కుల్లో పడింది. తాజా ఘటనలతో యుద్ధం అంచున నిల్చుంది. ప్రతి యుద్ధం ప్రపంచంలో అనిశ్చితిని పెంచేదే. మరీ ముఖ్యంగా, ప్రపంచానికి ఇంధన భాండా గారం లాంటి పశ్చిమాసియా యుద్ధక్షేత్రంగా మారితే ఇక చెప్పేదేముంది! తీవ్ర పరిణామాలు తప్పవు. ఇరాన్ – ఇజ్రాయెల్‌ల మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణంతో ప్రస్తుతం ప్రపంచమంతటా ఉత్కంఠ నెలకొన్నది అందుకే! వ్యవహారాన్ని తెగేదాకా లాగి, ప్రపంచం రెండు శిబిరాలుగా చీలితే కష్టం. ఇరాన్ దాడితో పని లేకుండా గాజాలో యుద్ధం కొనసాగిస్తామని ఇజ్రాయెల్ అంటోంది. అంటే, ఇరాన్ – ఇజ్రాయెల్ సంక్షోభం ముగియనే లేదని స్పష్టమవుతోంది. తక్షణమే అంతర్జాతీయ సమాజం బరిలోకి దిగి, ముందు గాజాలో దాడులు, పాలెస్తీనాలో అమాయక పౌరుల మరణాలు ఆగేలా చూడాలి. ఇజ్రాయెల్‌కు 66 శాతం మేర ఆయుధాలిస్తున్న అమెరికా, అలాగే ఇతర ఆయుధ సరఫరా దేశాలు తమ సరఫరాలు తగ్గించగలిగితే మేలు. అంతకంతకూ అంతర్జాతీయంగా తాను ఒంటరి అవుతున్నానని ఇజ్రాయెల్ గుర్తించాలి. 'అబ్రహమ్ ఒడంబడికల' ద్వారా మితవాద అరబ్ దేశాలు నెయ్యానికి ముందుకు రావడంతో దానికి కలి గిన ప్రయోజనం పోతుంది. అయినా, ఇంతకు ముందు, ఇకపైన కూడా మధ్య ప్రాచ్యంలో ఇరాన్, ఇజ్రాయెల్‌లు రెండు ప్రధాన సైనిక శక్తులు. ఇరుపక్షాలూ లక్ష్మణరేఖ దాటాయి. వాటి మధ్య ఘర్షణ చివరకు యుద్ధంగా పర్యవసిస్తే అది రెంటికీ నష్టమే. కాబట్టి, మంకుపట్టు వీడి, వెనక్కు తగ్గాలి. ప్రస్తుత ఉద్రిక్తతను చల్లార్చాలి. పొంచివున్న పెను యుద్ధం ముప్పును నివారించాలి. పశ్చిమాసి యాలో ఉద్రిక్తతలు కొనసాగితే, ప్రపంచ చమురు సరఫరాలు సైతం అస్తవ్యస్తమై, ధరలు పెరుగు తాయి. రష్యా నుంచి చమురు సరఫరా కోసం ఎర్రసముద్రంపై ఆధారపడే మన దేశానికీ ఇబ్బందే. భారత్ సూచించినట్టు మళ్ళీ దౌత్యమార్గాన్ని ఆశ్రయించడమే అన్ని వివాదాలకూ పరిష్కారం.

# తెలుగుదేశం తోనే రాష్ట్ర అభివృద్ధి...: ముప్పిడి

కొవ్వూరు,ఏప్రియల్ 20 (రాయల్ జర్నలిజం): రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్ర అభివృద్ధి చేసిన దాఖలాలు లేవని గ్రామాలు అభివృద్ధి చెందాలన్నా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు రావాలన్నా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గెలిపించు కోవాలని కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు శనివారం కొవ్వూరు మండలం ఆరికరేవుల గ్రామంలో కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లిన తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో వేసిన సిమెంటు రోడ్లు తప్ప వైసీపీ పాలనలో చేసిన అభివృద్ధి కనబడడం లేదని కనీసం డ్రైనేజీ వ్యవస్థను కూడా ఏర్పాటు చేయలేని పరిస్థితుల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఉందని, గ్రామాల్లో నీటి కుళాయిలు లేక డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే గ్రామాలలో నీటి కుళాయిలు డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నా రు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు ఒట్టికూటి వెంకటేశ్వ రరావు, చిడిపి గ్రామ సర్పంచ్ పాలడుగుల లక్ష్మణ రావు, యనమదల సుబ్రహ్మణ్యం, చావా శ్రీనివా సరావు, యనమదల శివయ్య, గుత్త రమణ, ఒరిగేటి కాంతరాజు,




అల్లువెంకటరమణ, మల్లిపూడి దుర్గా ప్రసాద్,జనసేన పార్టీ కొవ్వూరు టౌన్ అధ్యక్షులు శ్రీ దేగల రాము, సీనియర్ నాయకులు గంగుమళ్ళ స్వామి,కన్నాజిరామాంజనేయులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యం: రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం,ఏప్రియల్ 20 (రాయల్ జర్నలిజం): అభివృద్ధి, సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వీరవాసరం గ్రామానికి చెందిన సుమారు 50 మంది జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం సాయంత్రం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సమక్షంలో వైసీపీలో చేరారు. వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్





మాట్లాడుతూ భీమవరం నియోజవర్గాన్ని అభివృద్ధి చేయడంలో తాను నూటికి నూరు శాతం పని చేశానని అన్నారు. అదే మాదిరిగా వీరవాసరం గ్రామాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. ప్రతి గ్రామంలో కూడా సిసి రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలను మెరుగుపరచడం జరిగిందన్నారు. అదే మాదిరిగా త్రాగునీటి సమస్య పరిష్కారానికి శాశ్వత ప్రాతిపదికన జలజీవన్ మిషన్ పథకంలో నిధులను తీసుకొచ్చి పనిచేయడం జరిగిందన్నారు. వచ్చే నెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని, భీమవరం ఎమ్మెల్యేగా తనను ప్రజలు అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. భీమవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో రాష్ట్రస్థాయిలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. పార్టీలో చేరిన వారిలో మద్దాల సోమయ్య, కంచర్ల బోసు, బండి ప్రసాద్, మద్దాల బాబులు, మద్దాల అంజయ్య, చేగొండి తాతాజీ, ఉంగరాల రాంబాబు, తన్నీడి బాలాజీ, ముక్కు శ్రీనివాస్, రేడియో మూర్తి, జద్దు నాని, కర్ల రామకృష్ణ, మద్దాల శ్రీధర్ తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నూకల కనకరావు, కందుల సురేష్ లు పాల్గొన్నారు.

# భీమా పాలసీ పథ కంలో ఆ సందర్భాలను మిస్సింగ్ క్రెడిట్స్ ను సరిచేయాలి



భీమవరం,ఏప్రియల్ 20 (రాయల్ జర్నలిజం): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భీమా పథకం లో ఉన్న ఉపాధ్యాయుల భీమా పాలసీ పథ కంలో ఆ సందర్భాలను మిస్సింగ్ క్రెడిట్స్ ను సరిచేయాలిలిఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ భీమా పథకంలో అదనపు బాండ్ కోసం ప్రీమియం చెల్లించిన వారికి కొత్త బాండ్ జనరేట్ చేసి ఇవ్వాలని ఫైనల్ సెటిల్మెంట్ చెల్లించాలని ఏపీ జి ఎల్ ఐ లోన్స్ పెట్టుకున్న వారికి వెంటనే మంజూరు చేయాలని లోన్స్ రికవరీ అయినా కూడా రికవరీ అవనట్లు చూపిస్తున్నారని పై సమస్యలన్నీటిని పరిష్కరించాలని ఈరోజు ఏలూరు ఏపీ జిఎల్ఐ ఉపసంచాలకులును కలిసి ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ట్రెజరర్ శ్రీ గోపి మూర్తి ఈస్ట్ వెస్ట్ గోదావరి జిల్లాల అధ్యక్షులు పి జయకర్ పిఎస్ విజయరామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏకేవీ రామభద్రం జిల్లా నాయకులు కే శ్రీదేవి, సీ. హెచ్. పట్టాభిరామయ్య, శివప్రసాద్, రత్నరాజు, కె.వి.సత్యనారాయణమూర్తి వినతిపత్రంతో ప్రాతినిధ్యం చేశారు

# సాధారణ ఎన్నికలలో ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలి

భీమవరం,ఏప్రియల్ 20 (రాయల్ జర్నలిజం): జిల్లాలోని ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు . ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకొనేందుకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల కమీషన్ వారు ఈ ఎన్నికలలో 85 సంవత్సరములు నిండిన సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులు మరియు సర్వీసు ఓటర్లు, ఎన్నికల విధులలో పాల్గొనే పోలింగు సిబ్బంది యితర ఎన్నికల విధులకు హాజరగు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఎన్నికల విధులకు హాజరయ్యే డ్రైవర్లు, కండక్టర్లు, క్లీనర్లు మరియు అత్యవసర సేవలందించు వివిధ శాఖలకు చెందిన సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించు కోనేందుకు పోస్టల్ బ్యాలట్, ETPBS (సర్వీసు ఓటర్లు), హెూం ఓటింగ్ ద్వారా ప్రత్యేక సౌకర్యము కల్పించడం జరిగిందన్నారు.

**హెూం ఓటర్లు** :ముఖ్యంగా 85 సంవత్సరములు పైబడిన వృద్ధులకు, దివ్యాంగులు మరియు కోవిడ్ 19 పాజిటివ్ పేషంట్లు వారు కోరుకోన్నచో వారి ఇంటి వద్దనే వారి ఓటును వేయుటకు ప్రత్యేక పోలింగ్ టీములు ఏర్పాటు చేసి ఇళ్ళ వద్దకు టీములు పంపబడునని తెలిపారు. వారికి అందరికి సంబంధిత బిఎల్ఓల ద్వారా ఫారం 12డి అంద జేసి, హెూం ఓటింగుకు సమ్మతి తెల్పిన వారినుండి పూరించిన ఫారం 12డి బిఎల్వోలు ద్వారా 22.04.2024 వరకు స్వీకరించి వాటిని ఆమోదించిన పిదప 03.05 .2024 నుండి 05.05.2024 వరకు హెూం టీముల ద్వారా వారి ఇంటి వద్ద ఓటు వేయించుకొని స్వీకరించబ డునన్నారు. జిల్లాలో 7,641 మంది 85 సంవత్సరములు పైబడిన ఓటర్లు మరియు 19,232 మంది దివ్యాంగులు ఓటర్లు ఉండగా, ఇప్పటి వరకు 267 మంది 85 సంవత్సరములు పైబడినవారు మరియు 262 మంది దివ్యాంగులు మొత్తము 519 తమ ఓటు హక్కును ఇంటివద్దే వినియోగించుకొనుటకు ఫారం 12డి ద్వారా దరఖాస్తు చేసుకుని ఉన్నారన్నారు. వాటిని పరిశీలించి వారికి ఓటు హక్కును ఇంటివద్దే వినియోగించుకొనేందుకు అవకాశం కల్పించబడునన్నారు.

**హెూమ్ ఓటింగ్ విజిట్ షెడ్యూల్** :జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గానికి మూడు చొప్పున పోలింగ్ టీములను ఏర్పాటు చేయడం జరిగిందని, పోలింగ్ టీములు మే 3వ తేదీ నుంచి 7వ తేదీ వరకు పర్యటించడం జరుగుతుందన్నారు.

**పోలింగు సిబ్బంది మరియు ఇతర ఎన్నికల సిబ్బంది** :ఎన్నికల విధులకు హాజరయ్యే ప్రతి ఉద్యోగికి మరియు అధికారులకు పోలీసు సిబ్బందికి, ఎన్నికల విధులకు హాజరగు నాన్ గవర్నమెంట్ ఉద్యోగులు డ్రైవర్లు, క్లీనర్లు, కండక్టర్లు, వీడియోగ్రాఫర్లు, అందరికీ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటును వినియోగించుకొనుటకు అవకాశం కల్పించబడి నదన్నారు. వారు 26.04.2024 తేదీలోగా ఫారం అంటే ఉంది 12ను పూరించి వారు జిల్లాలో పనిచేయు ప్రాంతము లోని రిటర్నింగ్ అధికారికి సమర్పించవలెను మరియు పోలింగు సిబ్బందికి జరుగు ట్రైనింగుల యందు ఫారం 12 ఇవ్వవచ్చును. వీరికి ఓటింగు సౌకర్యము కల్పించుటకు ట్రైనింగు సెంటర్ల వద్ద మరియు రిటర్నింగ్ అధికారి వారి కార్యాలయము వద్ద ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగింది. 06.05.2024 నుండి 08.05.2024 వరకు ఫెసిలిటేషన్ సెంటర్ల వద్ద ఉదయం 9.00 గం. నుండి సా.5.00 గం. వరకు ఫారం 12 ద్వారా దరఖాస్తు చేసుకున్న వారందరికీ పోస్టల్ బ్యాలెట్ ఓటింగు సౌకర్యం కల్పించబ డును.

**ఫెసిలిటేషన్ సెంటర్ షెడ్యూల్** :మే 6వ తేదీ నుంచి 8వ తేదీ వరకు నియోజకవర్గాల్లో ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో పనిచేసే ఇతర జిల్లాలకు చెందిన ఉద్యోగులు మరియు అధికారులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా వారి యొక్క ఓటును వినియోగించుకొనుటకు ఫామ్ 12 ను ప్రస్తుతం జిల్లాలో పనిచేయు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారికి అందచేయవలెనన్నారు. వాటిని సంబంధిత జిల్లాలకు పంపి ఆ జిల్లాల నుండి పోస్టల్ బ్యాలట్ ను తెప్పించి జిల్లాలో పెసిలిటేషన్ సెంటర్లలో వారి ఓటు హక్కును వేసుకొనేందుకు అవకాశం కల్పించబడును. అదేవిధముగా జిల్లాకు చెంది ఇతర జిల్లాలలో పని చేయు ఉద్యోగులు మరియు అధికారుల యొక్క ఫారం 12 వారు పనిచేయు జిల్లా కలెక్టర్ వారి నుండి స్వీకరించబడును. మరియు వారు పనిచేయు జిల్లాలకి పోస్టల్ బ్యాలట్ పంపి సంబంధిత రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోని ఫెసిలిటేషన్ లో ఓటును వేసుకొనవచ్చును.

**అత్యవసర సేవలు అందించు వివిధ శాఖల ఉద్యోగులు** :పోలింగు రోజు డ్యూటీలో వున్న అత్యవసర సర్వీసులో పనిచేయు 33 శాఖలకు చెందిన అనగా (మెట్రో, రైల్వే ట్రాన్స్పోర్ట్ సర్వీసెస్, మీడియా సిబ్బంది, ఎలక్ట్రిసిటీ ఏ.పి.ఎస్.పి.డి.సి.ఎల్. బి.ఎస్.ఎన్.ఎల్. పోస్టల్ అండ్ టెలిగ్రామ్, దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియో, స్టేట్ మిల్క్ యూనియన్ అండ్ మిల్క్ కోఆపరేటివ్ సొసైటీస్, హెల్త్



డిపార్టుమెంటు, ఫుడ్ కార్పోరేషన్ డిపార్టుమెంటు, విమానయాన శాఖ, రోడ్ ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్, అగ్నిమాపక సేవలు, ట్రాఫిక్ పోలీస్, అంబులెన్సు సేవలు, షిప్పింగ్ సేవలు, ఫైర్ ఫోర్సు శాఖ, జైళ్ళ శాఖ, ఎక్సైజ్ శాఖ, వాటర్ అథారిటీ, ట్రెసరి సేవలు, అటవీ శాఖ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ, పోలీసు శాఖ, సివిల్ డిఫెన్స్ మరియు హెూమ్ గార్డ్స్, ఫుడ్ సివిల్ సప్లయిస్ అండ్ కన్స్యూమర్ అఫైర్స్, పవర్ ఏ.పి.ట్రాన్స్కో, ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు, నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్, విపత్తు నిర్వహణ శాఖ) సంస్థల ఉద్యోగులకు, అధికారులకు పోస్టల్ ఓటింగు సౌకర్యం కల్పించడం జరిగినదన్నారు. వారు పారం 12డి దరఖాస్తును రిటర్నింగ్ అధికారికి అందచేసి రిటర్నింగ్ అధికారి వారి కార్యాలయము నందు ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ నందు 06.05.2024 నుండి 08.05.2024 వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటును వినియోగించు కొనవచ్చునన్నారు.

**సర్వీసు ఓటర్లు** :లిఆర్మీ నందు ఇతర మిలటరీ సిర్వీసులందు పనిచేయు సర్వీస్ ఓటర్లకు ETPBS ద్వారా పోస్టల్ బ్యాలట్ సౌకర్యము కల్పించబడినది. వీరికి ETPBS పోర్టలు ద్వారా పోస్టలు బ్యాలట్ ను ఆన్ లైన్ ద్వారా వారికి పంపి వారినుండి పోస్టు ద్వారా పోస్టల్ బ్యాలట్ ను స్వీకరించబడును. ప్రస్తుతము వీరికి ETPBS ద్వారా బ్యాలట్ పేపర్ పంపి కౌంటింగ్ తేదీ ముందురోజు వరకు పోస్టు ద్వారా స్వీకరించబడునని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# తిరునాళ్ల ఏర్పాట్లపై సమీక్షా సమావేశం



రాయల్ జర్నలిజం (కాకుమాను) ఏప్రిల్ 20 : ప్రసిద్ధిగాంచిన కొండపాటూరు గ్రామంలో కొలువైయున్న స్వయంభూ శ్రీ పోలేరమ్మ అమ్మవారి తిరునాళ్ల ఏర్పాట్లపై పలు శాఖల అధికారులతో సమీక్షా సమావేశం శనివారం నిర్వహించారు. ఈనెల 30వ తేదీన జరుగు శ్రీ పోలేరమ్మ అమ్మవారి తిరునాళ్ల సందర్భంగా మండల డిప్యూటీ తహసీల్దార్ దేవరాజ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు తిరుణాల సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సమన్వయంతో పనిచేసే భక్తులకు అందుబాటులో ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ రవీంద్ర మాట్లాడుతూ వేలాదిమంది భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకునే విధంగా, ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి స్థాయిలో తమ బందోబస్తు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు శ్రీ పోలేరమ్మ అమ్మవారి ఆలయం వరకు మధ్యాహ్నం రెండు గంటల వరకు వాహనాలు వచ్చే విధంగా, గత సంవత్సరంలో ఏర్పడిన రద్దీని ఎస్సై రవీంద్రకు వివరించారు. ఈ సంవత్సరమైనా మధ్యాహ్నం రెండు గంటల వరకు ఇటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయం వరకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామ పెద్దలు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సురేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు కంఠమనేని నరేష్ బాబు, పలు శాఖల అధికారులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# 35 మంది గ్రామ వాలంటీర్ల రాజీనామా



రాయల్ జర్నలిజం(కారంచేడు) ఏప్రిల్ 20 : కారంచేడు మండలం స్వర్ణ గ్రామానికి చెందిన 35 మంది గ్రామ వాలంటీర్లు మండల ఎంపీపీ నీరికట్టు వాసు బాబు సర్పంచ్ మధుసూదన్ ఆధ్వర్యంలో రాజీనామా చేశారు తమ రాజీనామా పత్రాలను మండల ఎంపీడీవో కు సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని పర్చూరు నియోజకవర్గంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎడం బాలాజీని గెలిపించుకునేందుకే తమ రాజీనామా చేస్తున్నామని అన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసిన తమపై ప్రతిపక్షాలు కుట్ర చేశాయని అన్నారు. వైసీపీ గెలుపే లక్ష్యంగా తామంతా కలిసికట్టుగా పనిచేస్తామని తెలిపారు.

# 22న పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నామినేషన్



రాయల్ జర్నలిజం ( కారంచేడు ) ఏప్రిల్ 20 : పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఈనెల 22వ తేదీన నామినేషన్ దాఖలు చేయనున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ వర్గాలు తెలిపారు. ఈ సందర్భంగా మార్టూరు నుండి ర్యాలీగా బయలుదేరి పర్చూరు ఆర్ .ఓ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేస్తారని నామినేషన్ కార్యక్రమానికి తెలుగుదేశం ,బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# మిరప పంటకు గిట్టుబాటు ధర కల్పించండి అంటున్న రైతులు



రాయల్ జర్నలిజం(కారంచేడు) ఏప్రిల్ 20 : కారంచేడు మండలంలో రబి సీజన్లో రైతులు ఎక్కువగా సాగు చేసిన పంటల్లో మిరప కూడా ఒకటి అయితే ప్రస్తుతం మిరప పంట చేతికి వచ్చే సమయానికి గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు పూర్తిగా నష్టపోతామని అంటున్నారు. గతంలో క్వింటాలు 25 వేలు ఉండగా ప్రస్తుతం 18 వేల రూపాయలు ఉందని రైతులు అంటున్నారు. ప్రభుత్వం అధికారులు స్పందించి మిరప పంటకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని అంటున్నారు.

# ఒక్క అవకాశమిస్తే అవినీతిలేని పాలన అందిస్తా!!-వేగేశన నరేంద్రవర్మ

రాయల్ జర్నలిజం( బాపట్ల ) ఏప్రిల్ 20 :ఒక్క అవకాశం ఇస్తే బాపట్ల లో అవినీతి లేని పరిపాలన అందిస్తానని బాపట్ల నియోజకవర్గ టీడీపి, బీజేపీ, జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. బాపట్ల నియోజకవర్గ టీడీపి, బీజేపీ, జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ ప్రచారానికి అభిమానుల నుండి విశేష స్పందన లభించింది. అడుగడుగునా జనం తమ అభిమాన నేతకు నీరాజనాలు పలికారు. నరేంద్ర వర్మ విజయాన్ని కాంక్షిస్తూ మహిళలు స్వచ్ఛందంగా విజయహారతులిచ్చారు. ప్రతి పల్లె పసుపుమయంగా మారిపోయి



జాతరను తలపించింది. వర్మ విజయం పక్కా అంటూ ప్రజలు జయ జయ ద్వానాలు పలికారు. జమ్ములపాలెం,చెరువు, జిల్లెలమూడి మూల పాలెంలో వేగేశన నరేంద్ర వర్మగారి ప్రచారం శనివారం విస్తృతంగా సాగింది. ఈ సందర్భంగా నరెంద్రవర్మ మాట్లాడుతూ ప్రధానంగా సాగునీరు, తాగునీరు, మురికి కాలువల ప్రక్షాళన, పంటకాలువల నిర్వహణ, వీధి దీపాలు, దోమల నివారణ విషయంలో గత పాలకులు అనుసరించిన తీరుపై జనం నుండి వచ్చిన అభ్యర్ధనల పై ఆయన స్పందిస్తూ వచ్చేది ప్రజా ప్రభుత్వమని ప్రజలందరి జీవితాలను మెరుగు పరచి, సమస్యల్లేని గ్రామాభివృద్ధి, పట్టణాభివృద్ధి సాధించడమే సంకీర్ణ కూటమి ప్రధాన ఉద్దేశ్యమని ప్రజలకు వివరించారు. లోకల్ మేనిఫెస్టోతో పాటు తెలుగుదేశం పార్టీ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజల జీవితాల్లో సమూల



మార్పులు తెస్తాయన్నార. అవ్వతాతల కోసం నెలకు నాలుగు వేల రూపాయలను ఒకటో తారీఖుకల్లా లబ్ధిదారుల చేతిలో ఉండేలా అన్ని ఏర్పాట్లు చేశామని వివరించారు. సైకిల్ గుర్తు పై ఓటేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా తెన్నేటి కృష్ణ ప్రసాద్ ని గెలిపించాల్సిందిగా ప్రజలను వేగేశన నరేంద్ర వర్మ అభ్యర్ధించారు. ఈ కార్యక్రమంలో టీడీపి, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నరేంద్రవర్మ ను గెలిపించేందుకు మేమంతా సిద్ధం

రాయల్ జర్నలిజం( బాపట్ల ) ఏప్రిల్ 20 : రాష్ట్రం లోని బిసిలకు అండగా నిలబడే పార్టీ కేవలం తెలుగుదేశం పార్టీనే అని ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసని శంకర రావు అన్నారు. శనివారం స్థానిక వేగేశన ఫౌండేషన్ కార్యాలయం లో అయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం పూర్తి మద్దత్తు తెలుగుదేశం పార్టీ కి అందించడం జరుగుతుందన్నారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం లో బిసి లకు తీరని ద్రోహం చేసిందన్నారు. వేగేశన నరేంద్ర వర్మలాంటి మంచి వ్యక్తిని గెలుపించుకుంటే అనగారిన వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సామాజిక న్యాయం చేస్తామంటోన్న వైసీపీ పాలకులకు అసలు సామాజిక న్యాయం అనే మాటకు అర్ధం తెలుసా అని ప్రశ్నించారు. విద్యా, వైద్యం, ఉచితంగా అందివ్వాలని, అలాంటివి లేకుండా, తాయిళాలు ఇచ్చుకుంటూ పోతూ దానిని సంక్షేమమనే పేరు పెట్టడం తగని వైసీపీపై మండిపడ్డారు. పంచయితీల్లో, నిధులేన్ని కారణంగా గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. బీసీల సంక్షేమానికి సంబంధించిన విషయం గురించి మాట్లాడటానికెళ్తే మీరు రాంగ్ అడ్రస్ కొచ్చినట్లున్నారని వ్యంగ్యంగా మాట్లాడారని కోనరఘుపతి పై మండిపడ్డారు. ఇదే విషయాన్ని వేగేశన నరేంద్ర వర్మ చాలా సానుకూలంగా స్పందించారాని అందరూ కలిస్తేనే సమాజం, కచ్చితంగా బీసీల సంక్షేమానికి అందరూ కలసికట్టుగా పని చేద్దామని నరేంద్ర వర్మ అన్నారని తెలిపారు. ఇలాంటి మంచి విజన్ ఉన్న వ్యక్తిని గెలుపించుకోవడం కోసం బడుగు, బలహీన, మైనారిటీ వర్గాల ప్రజలందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇతర పార్టీలలో పని చేస్తోన్న బీసీ సోదరులు కూడా ఏది మంచో ఏది చెడో ఆలోచించి ఓటు విషయానికొచ్చే సరికి నరేంద్ర వర్మ కి గెలిపించుకోవడంలో భాగంగా సైకిల్ గుర్తుకి ఓటేయాలని ప్రజలకు సూచించారు. నియోజకవర్గం ప్రధాన రంగాలైన టూరిజం, ఆక్వా, అగ్రికల్చర్ రంగాల్లో ఎలాంటి అభివృద్ధి చేశారో ఈ అయిదేళ్లలో ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే కోనరఘుపతిని డిమాండ్ చేశారు. మూడు పరిశ్రమలను తెస్తానని హామీలు, వాగ్దానాలు చేసిన కోన రఘుపతి ఈ విషయంలో ప్రజలకు ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. కులవృత్తులు, చేతి వృత్తులు చేసుకునే బడుగు బలహీన వర్గాల ప్రజలు వైసీపి పాలనలో అష్టకష్టాలు పడుతున్నారని ఆవేదన చెందారు. ఇలాంటి పాలకులకు బుద్ధి చెప్పి తన సేవాగుణంతో ఎంతోమంది నిరుపేదల బతుకుల్లో వెలుగులు నింపిన వేగేశన నరేంద్ర వర్మ ని గెలిపించాలని జిల్లా



బీసీ ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం నరెంద్రవర్మ మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో యాభైశాతం ఉన్న బీసీల అభ్యున్నతికి తమ ప్రభుత్వం కచ్చితంగా కృషి చేస్తుందన్నారు. బీసీలందరికీ సమన్యాయం కల్పిస్తామని ఈ విషయంలో నూటికి నూరుశాతం శక్తివంచన లేకుండా పని చేస్తానని వేగేశన నరేంద్ర వర్మ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసలహాదారులు అంగలకుదురు నటరాజన్, జిల్లా కార్యదర్శులు ఎన్ ఎస్ పి రాజు, మారం రవికుమార్, బాపట్ల నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కంకణాల బాలమ్మ, బాపట్ల పట్టణ యువజన అధ్యక్షులు ఉప్పలదిన్నె గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు చర్యలు

రాయల్ జర్నలిజం( బాపట్ల ) ఏప్రిల్ 20 : ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహణే లక్ష్యంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. బాపట్ల జిల్లాలోని రేపల్లె నియెజకవర్గం పరిధిలో చెరుకుపల్లి, నగరం, నిజాంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో వున్న సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను శనివారం జిల్లా ఎస్పీ పరిశీలించారు. పోలింగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా తీసుకోవలసిన ముందస్తు చర్యల గురించి అధికారులకు పలు సూచనలు చేసినారు. రేపల్లె నియోజకవర్గం లోని చెరుకుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంబొట్లపాలెం, గుళ్ళపల్లి గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను, నగరం పోలీస్ స్టేషన్ పరిధిలోని నగరం, బోరుమాదిగ పల్లి, యేలేటిపాలెం గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను, నిజాంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని నిజాంపట్నం, ఆముదాలపల్లి, గోకర్ణమఠం తదితర సమస్యాత్మక గ్రామాలలోని పోలింగ్ కేందారాలను జిల్లా ఎస్పీ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల చుట్టూ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చెయ్యాలని, పోలింగ్ కు ముందు రోజే తగిన లైటింగ్, బ్యారికేటింగ్ ఏర్పాటు చేయించుకోవాలన్నారు. పోలింగ్ సమయంలో ఎటువంటి



అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తగిన భద్రత చర్యల తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో అన్నిచోట్ల అభ్యర్థులు నామినేషన్ ప్రక్రియ ప్రశాంతవాతావరణంలో జరుగుతుందన్నారు. మే 13న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ఇప్పటికే జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలను గుర్తించి, వాటిలో గతంలో ఏదైనా అవాంఛనీయ ఘటనలు జరగడానికి అవకాశం ఉన్న గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా, మిగిలిన వాటిని సాధారణ పోలింగ్ కేంద్రాలుగా గుర్తించడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలో చోటు చేసుకోకుండా ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ రోజు రేపల్లె నియోజకవర్గం లోని సమస్యాత్మక గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవలసిన భద్రతాపరమైన చర్యలు, క్యూలైన్ల ఏర్పాటు, తగిన లైటింగ్, బారికేడింగ్ తదితర విషయాల గురించి పోలీస్ అధికారులతో సమీక్షించడం జరిగిందన్నారు. నిజాంపట్నం, చందోలు పరిధిలోని ఎస్.ఎస్.టి బృందాలు ఎలా విధులు నిర్వహిస్తున్నారు, వాహన తనిఖీలు ఎలా నిర్వహిస్తున్నారు, వారి పనితీరు ఎలా ఉందని తనిఖీ చేసి వారికి సూచనలు ఇవ్వడం జరిగిందని, ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు అనుక్షణం అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పోలీస్ అధికారులకు సూచించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రేపల్లె డిఎస్పి టి.మురళీకృష్ణ, రేపల్లె రూరల్ సీఐ మల్లికార్జున, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వేగేశన ఆధ్వర్యంలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఏప్రిల్ 20 : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడి జన్మదిన వేడుకలు శనివారం స్థానిక టీడీపి,బీజేపీ, జనసేన పార్టీ ల ఉమ్మడి అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యం లో నియోజకవర్గ టీడీపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో టీడీపి,బీజేపీ, జనసేన నాయకులు, అభిమా నులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మూడుగా పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు బొమ్మకు గజమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పి0చారు. ఈ సందర్భంగా బాపట్ల నియోజకవర్గ టీడీపి, బీజేపీ,జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ విద్యార్థి దశనుంచే నారా చంద్రబాబు నాయుడు రాజకీయాల్లో చురుకుగా ఉండే వారని, గొప్ప విజనరీ నాయకుడుని మరో సారి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చెయ్యాల్సిన అవసరం ప్రతి ఒక్కరికీ ఉందని ఆయన అభిమానులు, కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. అనంతరం కేక్ కట్ చేసి నారా చంద్రబాబు నాయుడుకి మీడియా ముఖంగా శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా నిర్వహించిన అంగన్వాడీ పట్టభద్రుల దినోత్సవం

రాయల్ జర్నలిజం( కర్లపాలెం ) ఏప్రిల్ 20 : పిట్టలవారి పాలెం మండలం ఛందోలు గ్రామం లో ని అంగన్వాడీ కేంద్రం నందు పట్టభద్రుల దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సీడీపీ ఓ శైలజ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు చిన్నారులకు ఒక వరం అన్నారు.లక్షలు వెచ్చించి ప్లే స్కూల్ అని చేర్పే వారు అక్కడి వాతావరణం కంటే ఎన్నో రెట్లు మంచి వాతావరణం తమ కేంద్రాలలో దొరుకుతుంది అన్నారు. చిన్న వయసు నుండి తమ కేంద్రాలలో చిన్నారులను ఉత్తీర్ణత పొందిన అంగన్వాడీలతో పర్యవేక్షించట%శీ% జరుగుతుంది అన్నారు. చిన్న వయసు నుండే చిన్నారులకు తమ అంగన్వాడీ కేంద్రాల ద్వారా 5 రకాల అబివృద్ధి కలిగిస్తున్నాం అన్నారు.శారీరక అబివృద్ధి,సూక్ష్మ స్థూల కండరాల అబివృద్ధి కి, రోజుకు ఒక అంశం ద్వారా విద్యా బోధన, సామాజిక భావోద్వేగ అబివృద్ధి(పక్కవారితో పరిచయం), బాషాఅబివృద్ధి(స్పష్టత)పాటలు, కథలు, అక్షరాలు చెప్పటం ద్వారా మేధాబివృద్ధి(ఆట పాటలతో నేర్పే విద్య), సృజనాత్మకత ఈ అంశాల వల్ల చిన్న వయసు నుండే వారిలో సమాజం పట్ల అవగాహన పెరిగి చదువులో రాణిస్తారన్నారు. ఛందోలు సెక్టార్ లో మొత్తం ఈ సంవత్సరం కి గాను45 చిన్నారులు మంది పట్టభద్రుల అయ్యారు అన్నారు. పట్టభద్రులు అయిన వారిని ప్రాథమిక పాఠశాల లకు పంపుతారు అన్నారు. అంగన్వాడీ లో చిన్నారుల తల్లిదండ్రులు రూపాయి ఖర్చు



కూడా పెట్టె అవసరం ఉండదు. ప్రైవేట్ పాఠశాల లో చిన్న గదుల్లోనే విద్య అందిస్తారన్నారు. అప్పడు చిన్నారులతో మేధా శక్తి పెంపొందించే అవకాశం ఉండదు అన్నారు.. అంగన్వాడీ లో ట్రైన్డ్ ఆయా ద్వారా పౌష్టికాహారం నిత్యం అందించటం జరుగుతుంది అన్నారు .అంగన్వాడీ ఆయా లు ప్రతి రోజు చిన్నారులను పాఠశాలకు దగ్గరుండి తీసుకు వెళ్లి,ఇంటికి తీసుకు రావటం జరుగుతుంది అన్నారు.19రకాల వస్తువులు కలిగిన ప్రీ స్కూల్ కిట్ విద్యార్థులకు ఇస్తున్నాం అన్నారు.పెళ్లి అయిన యువతులు గర్భవతి అయిన దగ్గర నుండి తమ శాఖ ద్వారా ప్రత్యేక పర్యవేక్షణ చేసి పౌష్టికాహారం జాగ్రత్తగా అందిస్తున్నాం అన్నారు. దీనిలో భాగంగా ఈ 5 సం॥రాలు నిండిన పిల్లలు ప్రీ అమరి - 1, ప్రీప్రైమరి -2 సిలబస్ పూర్తి చేసుకుని ప్రాథమిక పాఠశాల లో చేరడానికి సిద్ధంగాఉన్న వారికి పట్టాలు(ప్రసంసాపత్రాలు) అందించారు.సూపర్ వైజర్ అరుణ కుమారి, అంగన్వాడీ కార్యకర్తలు అతహర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు షాజాద్,చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నిర్దోషికి విముక్తి కలిగించిన న్యాయవాది



రాయల్ జర్నలిజం(తెనాలి) ఏప్రియల్ 20 : ఎన్.సి.బి వారు అక్రమంగా 955.50 కేజీల గంజాయి తో కేసు నమోదు చేసిన కేసునుండి ఓ బాదితునికి విముక్తి కలిగిందని తెనాలి బార్ అసోషియేషన్ న్యాయవాది మారౌతు వేంకటసాంబశివరావు అన్నారు. శనివారం తన కార్యాలయం లో జరిగిన వేలేఖరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ గత కొద్ది కాలం క్రితం అనకాపల్లి కి చెంది న జె.లవరాజు పై ఎన్.సి.బి (నార్కొయిక్ కంట్రోల్ బ్యూరో ) వారు అక్రమంగా 955.50 కేజీల గంజాయి తో ఏ1 గా కేసు నమోదు చేయగా ఆ కేసునుండి తన న్యాయవాద ప్రతిభ వాదనలతో ఎల్.బి నగర్ మొదటి అదనపు జిల్లా కోర్టు వారు తన వాదనతో ఏకీభవించి సదరు కేసునుండి జె.లవరాజు కు విముక్తి కల్గించారని, ఇలా అమాయకులపై మోపబడిన అనేక కేసులను తన ప్రతిబతో వారికి విముక్తి కలిగించానని, ఎవరి కైనా ఎటువంటి న్యాయపరమైన అవసరాలు ఉంటె తనను కలవవచ్చని తనకు చేతనైనంత వరకు సహాయ-సహకారములు అందించగలనని ఆయనన్నారు. వీరు గతంలో రేపల్లె తాలూక అడవులదీవి కేసులోనూ తన సుదీర్ఘ వాదనలతో తెనాలి కోర్టులో వాదించి ముద్దాయిలకు శిక్షలు ఖరారు చేయించిన విషయం విదితమేనని, ఎందరికో న్యాయపరపరమైనా సహాయ సహకారములు అందిస్తున్న వ్యక్తి మా బార్ అసోషియేషన్ న్యాయవాది కావటం తమ కెంతో ఆనందం గా ఉందని పలువురు న్యాయవాదులు మారౌతు వేంకటసాంబశివరావును అభినందించారు.

## సోలార్‌ప్యానెల్స్ పెట్టుకుంటేనే...గ్రేటర్‌లో ఇళ్లకు అనుమతి!

హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇళ్లపై సోలార్‌ప్యానెల్స్ ఏర్పాటు చేసుకుంటేనే ఇంటి అనుమతులు మంజూరు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. లోక్‌సభ ఎన్నికల తర్వాత దీనికి సంబంధించి విధానపరమైన నిర్ణయం తీసుకోనుంది. సౌర విద్యుత్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో ప్రతీ ఇంటిపై సోలార్‌ప్యానెల్స్ ఏర్పాటు చేసుకోవాలనే కచ్చితమైన నిబంధన తీసుకురావాలనుకుంటోంది. తద్వారా నగరాల్లో విపరీతంగా పెరిగిపోతున్న విద్యుత్ అవసరాలను స్థానికంగానే ఉత్పత్తి చేసుకొని వినియోగించుకునేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. కాలుష్యరహిత విద్యుత్ ఉత్పాదన లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకోవాలనుకుంటోంది. గ్రామాలను కూడా సోలార్ ఎనర్జీ హబ్‌లుగా మార్చాలని భావిస్తోంది. ప్రతీ గ్రామంలోనూ నాలుగైదు ఎకరాల విస్తీర్ణంలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి స్థానికంగా ఉండే సబ్‌స్టేషన్లకు వీటిని అనుసంధానిస్తారు. తద్వారా ఆ గ్రామాలకు విద్యుత్ సమస్య ఎదురుకాకుండా చూడాలన్న అభిప్రాయానికి వచ్చారు. దీనిపై విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆ శాఖ ఉన్నతాధికారులతో చర్చించి రోడ్‌మ్యాప్ రూపొందించారు. ఎన్నికల తర్వాత ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోనూ పూర్తిస్థాయిలో చర్చించిన అనంతరం మంత్రివర్గంలో ఈ కీలక నిర్ణయం తీసుకొని అమలు చేయాలని భావిస్తున్నారు. విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం కావాలంటే.. సోలార్ ఎనర్జీనే ప్రధానం అన్న అభిప్రాయానికి వచ్చారు. ప్రస్తుతం థర్మల్, హైడల్ జనరేషన్‌తోపాటు సౌర, పవనవిద్యుత్ రాష్ట్రంలో ఉత్పత్తి అవుతోంది. హైడల్ పవర్ అందుబాటులో లేని సమయంలో రాష్ట్రంలో విద్యుత్ అవసరాలకు బయట నుంచి ఎక్కువ మొత్తానికి విద్యుత్ కొనాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్న నేపథ్యంలో సౌర విద్యుత్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. రిజర్వాయర్లలోనూ..: నాగార్జునసాగర్ రిజర్వాయర్‌లోనూ ఫ్లోటింగ్ సోలార్‌ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. దీనితోపాటు చిన్న, మధ్య తరహా నీటిపారుదల ప్రాజెక్టుల్లో ఫ్లోటింగ్ సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ ఉత్పాదనతోపాటు, నీరు ఆవిరవ డాన్ని తగ్గించడానికి అవకాశం ఉంటుందని ఆ శాఖ అధికారులు చెబుతున్నారు. అవసరమైతే రిజర్వాయర్ల నుంచి నీరు వెళ్లే కాలువ గట్లపై కూడా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయడం వల్ల వేలాది మెగావాట్ల విద్యుత్ ఉత్పాదనకు అవకాశం ఏర్పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఎల్లంపల్లి రిజర్వాయర్‌లో ఇప్పటికే సింగరేణి సంస్థ ఫ్లోటింగ్ సోలార్‌ప్యానెల్స్ ఏర్పాటు చేసిన సంగతి విదితమే. సింగరేణి ఓపెన్ కాస్ట్ మైన్స్‌లో బొగ్గు తవ్విన తర్వాత ఆ ప్రాంతాలనూ ఈ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగించుకోవాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. గ్రీనర్ ఎనర్జీకి స్కాండినేవియన్ దేశాలు అధిక ప్రా ధాన్యం ఇస్తున్న మాదిరిగానే తెలంగాణలోనూ ఆ మోడల్‌ను అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయానికి వచ్చింది. ప్రస్తుతం థర్మల్ విద్యుత్ ప్లాంట్‌ల నిర్మాణంతోపాటు వాటి నిర్వహణ, బొగ్గు ధరలు ఏటేటా పెరుగుతున్న తరుణంలో విద్యుత్ ధర పెరుగుతూ వస్తోంది. ఇది ప్రభుత్వంపైనే కాకుండా వినియోగదారులకు మోయలేని భారంగా మారుతున్న తరుణంలో సోలార్ పవర్‌ను ప్రోత్సహించాలని నిర్ణయానికి వచ్చింది.

## పాపం అంబానీ, ఆదానీలు చాలా పేదోళ్లు, జస్ట్ రూ 16 లక్షల కోట్లు రుణమాఫీ చేసిన మోదీ, టార్గెట్

న్యూఢిల్లీ : భారతదేశంలోని శ్రీమంతులకు ప్రధాని నరేంద్ర మోదీ టీమ్ రెడ్ కార్పెట్ వేస్తోందని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఆరోపించారు. అంబానీ, అదానీలతోపాటు అత్యంత సంపన్నులకు సంబంధించి రూ 16 లక్షల కోట్ల రుణాలను కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం మాఫీ చేసిందని, కానీ రైతుల రుణాలు మాత్రమే మాఫీ చేయలేదని కర్ణాటక సీఎం సిద్దరామయ్య సంచలన ఆరోపణలు చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే దేశంలోని రైతుల రుణాలు మొత్తం మాఫీ చేస్తామని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అన్నారు. హాసన్ లోక్ సభ కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ఎన్నికల ప్రచారం చేసిన అనంతరం సీఎం సిద్దరామయ్య మీడియాతో మాట్లాడారు. రైతుల రుణమాఫీ హామీ పత్రాలపై ఇప్పటికే రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖార్గే సంతకాలు చేశారని సీఎం సిద్దరామయ్య అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశ వ్యాప్తంగా ఉన్న రైతుల రుణాలు మాఫీ చేస్తామని, మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు దేశంలోని రైతులు అందరికి కలిపి రూ. 76 వేల కోట్ల రుణాలను మాఫీ చేశారని సిద్దరామయ్య గుర్తు చేశారు. అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రభుత్వం రైతులకు చెందిన రూ 76 వేల కోట్ల రూపాయల రుణాలు మాఫీ చేస్తే తరువాత కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత ప్రధాని మోదీ మాత్రం అంబానీ, అదానీలకు 16 లక్షల కోట్ల రుణమాఫీ చేశారని సీఎ: సిద్దరామయ్య ఆరోపించారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే దేశం మొత్తం రైతుల రుణమాఫీ చేస్తామని సీఎం సిద్దరామయ్య హామీ ఇచ్చారు. రైతుల రుణమాఫీ చేస్తే పేద, మధ్యతరగతి ప్రజల కొనుగోలు శక్తి పెరిగే అవకాశం ఉందని సీఎం సిద్దరామయ్య అన్నారు. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఐదు ఉచిత హామీలను ఇప్పటికే అమలు చేస్తుందని, ఇప్పుడు కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మేం ప్రకటించిన 25 ఉచిత హామీలను అమలు చేసి మీ కుటుంబాల అకౌంట్ లో రూ. ఒక లక్షల రూపాయలు జమ చేస్తామని సీఎం సిద్దరామయ్య అన్నారు. హాసన్ లో మాజీ ప్రధాని హెచ్ డీ. దేవెగౌడ కుటుంబ రాజకీయాలకు కాస్త విశ్రాంతినిచ్చి ఈసారి హసన్ లోక్ సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని సీఎం సిద్దరామయ్య ఆజిల్లా ప్రజలకు మనవి చేశారు. గతంలో మోదీ హామీలపై మాటల తూటాలు పేల్చిన మాజీ ప్రధాని దేవెగౌడ ఇప్పుడు ఆయన తీరు మార్చుకున్నారని, తనకు మోదీకి విడదీయరాని అనుబంధం ఉందని దేవేగౌడ చోబుతున్నారని, మీ సంబంధం చాలా బాగుంటే కొబ్బరి పంటకు మద్దతు ధర ఎందుకు ఇవ్వకూడదు అని సీఎం సిద్దరామయ్య మాజీ ప్రధాని దేవేగౌడను ప్రశ్నించారు. ఇదే సమయంలో ప్రధాని నరేంద్ర మోదీ మీద మాజీ సీఎం సిద్దరామయ్య తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.

## విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి ప్రజలకు ముఖ్య గమనిక



అమరావతి : వేసవిలో రైలు ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని విశాఖపట్నం-బెంగళూరు మధ్య ప్రత్యేక రైళ్లను నడుపుతున్నారు. విశాఖ-ఎస్ఎంవీ బెంగళూరు (08549) ప్రత్యేక రైలు ఈ నెల 27 నుంచి జూన్ 29 వరకు ప్రతి శనివారం మధ్యాహ్నం 1.15 గంటలకు విశాఖపట్నంలో బయలుదేరుతుంది. తర్వాతరోజు ఉదయం 7.30 గంటలకు బెంగళూరుకు చేరుకుంటుంది. అలాగే ఎస్ఎంవీ బెంగళూరు-విశాఖ(08550) ప్రత్యేక రైలు ఈ నెల 28 నుంచి జూన్ 30 వరకు ప్రతి ఆదివారం మధ్యాహ్నం 12.00 గంటలకు బెంగళూరులో బయలుదేరుతుంది. తర్వాత రోజు ఉదయం 9.00 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఈ రైలు దువ్వాడ, రాజమహేంద్రవరం, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట స్టేషన్లలో ఆగుతుంది. తిరుపతి వెళ్లడానికి ఇబ్బంది పడుతున్న ప్రయాణికులకు మరో రైలు అందుబాటులోకి వచ్చినట్లు అవుతుంది. రేణిగుంటలో స్టాప్ ఉండటంతో అక్కడి నుంచి తిరుమల చేరుకోవచ్చు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు ప్రయాణికులను కోరుతున్నారు. వేసవికి ప్రత్యేక రైళ్లను అధిక సంఖ్యలో నడుపుతున్నట్లు రైల్వే మంత్రిత్వ శాఖ తెలిపింది. గతేడాది వేసవిలో 6369 ట్రిప్పులు నడపగా దాన్ని 9111 కు పెంచారు. అలాగే ప్రధాన రైలు మార్గాల్లో 2472 ట్రిప్పులు పెంచారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 1012 ట్రిప్పులు నడవనున్నాయి. ఏపీ, తెలంగాణ, తమిలనాడు, ఉత్తరప్రదేశ్, రాజస్తాన్, ఢిల్లీ, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు ఈ వేసవి ప్రత్యేక రైళ్లు నడుస్తున్నాయి. రైల్వే ట్రాక్ పునరుద్ధరణ పనుల్ని 2023-24 ఆర్థిక సంవత్సరంలో రికార్డుస్థాయిలో చేపట్టారు. విశాఖపట్నం జోన్ పరిధిలో 649 కిలోమీటర్ల ట్రాక్ ను పునరుద్ధరించారు. వేసవి రైళ్లు ఏప్రిల్, మే నెలల్లో 1079 ట్రిప్పులు అందుబాటులో ఉండనున్నాయి.

## టీడీపీ హ్యాట్రిక్‌కు వైసీపీ యువనేత బ్రేకులు వేస్తారా..!




అమరావతి : ఏపీలో పలు నియోజకవర్గాల్లో ఎన్నికలు హెూరా హెూరీగా సాగుతున్నాయి. విజయవాడ నగర పరిధిలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 2019లో వైసీపీ రెండు స్థానాలు గెలిచింది. ఈ సారి మూడు నియోజకవర్గాల పైన టీడీపీ, వైసీపీ ఫోకస్ చేసాయి. పశ్చిమం నుంచి బీజేపీ అభ్యర్ధి సుజనా చౌదరి పోటీ చేస్తున్నారు. సెంట్రల్ సీటులో బోండా ఉమ వర్సస్ వెల్లంపల్లి మధ్య పోటీ జరుగుతోంది. తూర్పు నియోజకవర్గంలో ఫలితం పైన ఆ సారి ఆసక్తి కనిపిస్తోంది.

**హ్యాట్రిక్ దక్కేనా :** విజయవాడ తూర్పు నుంచి హ్యాట్రిక్ సాధించేందుకు తెలుగుదేశం పార్టీ తరపున గద్దె రామ్మోహన్ బరిలో నిలవగా వైసీపీ తరపున మాజీ మంత్రి దేవినేని నెహ్రూ తనయుడు దేవినేని అవినాష్ మొదటిసారిగా తూర్పు బరిలో ప్రత్యర్ధిగా తలపడుతున్నారు. కాంగ్రెస్, వామపక్షాల అభ్యర్థి రంగంలో ఉన్నప్పటికీ గత ఎన్నికల మాదిరిగానే టీడీపీ కూటమి, వైసీపీ మధ్య ద్విముఖ పోటీ కనిపిస్తోంది. గద్దె రామ్మోహన్ పోటీ చేయటం ఇది నాలుగోసారి. 2009లో ఓటమి చెందినా 2014, 2019లో గెలుపొందారు. గత ఎన్నికల్లో జన సేన కూడా రంగంలో నిలిచింది. ఆ పార్టీ తరపున పోటీ చేసిన బత్తిన రాము గణనీయంగా 30వేల పైచిలుకు ఓట్లు సాధించారు. ఈసారి టీడీపీ, జనసేన కూటమి అభ్యర్థిగా గద్దె రామ్మోహన్ బరిలో ఉన్నారు.

**రామ్మోహన్ వర్సస్ అవినాశ్ :** గత ఎన్నికల్లో జనసేన నుంచి పోటీ చేసిన బత్తిన రాము ఇప్పుడు వైసీపీలో చేరారు. 2019లో వైసీపీ తరపున పోటీ చేసిన బొప్పన భవకుమార్ ఆ పార్టీకి రాజీనామా చేసి టీడీపీలో చేరి గద్దెకు మద్దతు ఇస్తున్నారు. గద్దె రామ్మోహన్ తన రాజకీయ ప్రస్థానాన్ని గన్నవరం నియోజకవర్గం నుంచి ప్రారంభించారు. 1994లో స్వతంత్రంగా పోటీ చేసి గెలుపొంది టీడీపీలో చేరారు. 1999లో విజయవాడ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. 2004లో కంకిపాడు నుంచి పోటీ చేసి దేవినేని నెహ్రూపై ఓడిపోయారు. 2014, 2019 ఎన్నికల్లో ఇదే నియోజకవర్గం నుంచి గెలుపొందారు. ఈ సారి గెలిచి హ్యాట్రిక్ కోసం ప్రయత్నిస్తున్నారు. ఇదే సమయంలో వైసీపీ వ్యూహాత్మకంగా దేవినేని అవినాశ్ ను బరిలోకి దింపింది.

**గెలుపు దక్కేదెవరికి :** అవినాశ్ కు బత్తిన రాము, మాజీ ఎమ్మెల్యే యలమంచిలి రవి మద్దతు కలిసొచ్చే అంశం. విజయవాడ తూర్పులో అవినాశ్ దాదాపు ఏడాదిన్నార కాలంగా పని చేసుకుంటున్నారు. క్రిష్ణా నదీ పరివాహక ప్రాంతాల్లో రిటైనింగ్ వాల్, పేదలకు ఇంటి స్థలాలు, సంక్షేమ పథకాల ఓట్ బ్యాంక్ కలిసి వస్తుందని అంచనా వేస్తున్నారు. రామ్మోహన్ రెండు సార్లు గెలిచి ఉండటంతో స్థానికంగా ఉన్న సత్సంబంధాలు కలిసి వస్తాయని భావిస్తున్నారు. జనసేనతో పొత్తు తో గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అదే సమయంలో అవినాశ్ సైతం తాను తూర్పు ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో అడుగు పెడతానని చెబుతున్నారు. దీంతో, తూర్పు లో ఎన్నికల ఫలితం పైన రాజకీయంగా ఆసక్తి కొనసాగుతోంది.

## కాకినాడలో పవన్ పై జగన్ విమర్శల్లో తడబాటు..! పాలకొల్లులో పోటీ, నాలుగో సీటు...




అమరావతి : ఏపీలో ఎన్నికలకు మరో 20 రోజులు మాత్రమే సమయం మిగిలున్న నేపథ్యంలో రాజకీయ పార్టీల అధినేతల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. ఇదే క్రమంలో వైసీపీ అధినేత, సీఎం జగన్ నిన్న కాకినాడలో జరిగిన మేమంతా సిద్ధం సభలో పాల్గొన్నారు. ఈ సభలో పవన్ కళ్యాణ్ పై దూకుడుగా విమర్శలు చేసిన జగన్ అందులో తడబడ్డారు. పవన్ ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యల్లో కొన్ని పొరబాటు వ్యాఖ్యలు చేశారు. పవన్ కళ్యాణ్ గతంలో పాలకొల్లులో పోటీ చేశారని, పిఠాపురం పవన్ కు నాలుగో నియోజకవర్గమంటూ సీఎం జగన్ కాకినాడ సభలో వ్యాఖ్యానించారు. అలాగే పవన్ కు నాలుగో భార్య లాగే నాలుగో నియోజకవర్గమంటూ జగన్ వ్యాఖ్యానించారు. వాస్తవానికి పాలకొల్లులో పవన్ ఎప్పుడూ పోటీ చేయలేదు. పవన్ సోదరుడు చిరంజీవి పాలకొల్లులో 2009లో పోటీ చేసి ఓడిపోయారు. అలాగే పవన్ కు పిఠాపురం మూడో నియోజకవర్గం మాత్రమే. గత ఎన్నికల్లో తొలిసారి భీమవరం, గాజువాకలో పోటీ చేసిన పవన్ రెండుచోట్లా ఓడిపోయారు. కాకినాడ సభలో పవన్ పై జగన్ చేసిన ఈ వ్యాఖ్యలు విని జనంతో పాటు వేదికపై ఉన్న వైసీపీ నేతలు కూడా మౌనంగా ఉండిపోయారు. దీంతో మరోసారి సీఎం జగన్ కు స్పీచ్ లు ఇస్తున్న వారిపై చర్చ జరుగుతోంది.

## రాంప్రసాద్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

### టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డి భార్యామణి హరిత రెడ్డి



రాయల్ జర్నలిజం(రాయచోటి) ఏప్రిల్ 20 : రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి భార్యామణి మండిపల్లి హరిత రెడ్డి, సోదరి శ్రీలత రెడ్డి, విద్యా రెడ్డి, రా హుల్ రెడ్డి లు శనివారం రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో రాజంపేట పార్లమెంటరీ టిడిపి అధికార ప్రతినిధి వతన్ నిసార్, సాలార్, సలీం ల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా హరిత, శ్రీలత లు వివిధ వర్గాల ప్రజలను, బీడీ కార్మికులను, మహిళ కార్మికులను కలిసి వారి స్థితిగతులను అడిగి తెలుసుకుని చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన సూపర్ సిక్స్ గురించి మీకు తెలుసా అని చెప్పి వారికి సూపర్ సిక్స్ పథకాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డి అర్ధాంగి హరిత రెడ్డి, సోదరి శ్రీలత రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి పట్టణ పుర ప్రజల్లో మంచి ఆదరణ ఉందని చెప్పారు. దీన్ని బట్టి చూస్తే ఈ నియోజకవర్గానికి రామ్ ప్రసాద్ రెడ్డి ఎమ్మెల్యే, ఈ రాష్ట్రానికి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతారని వారు ధీమా వ్యక్తం చేశారు. టిడిపి అధికారంలోకి వస్తే ఆడబిడ్డల సంక్షేమ కోసం నెలకు నెలకు 1500 రూపాయలు ఇస్తామని, ఇందులో ఎటువంటి ఆంక్షలు విధించమని నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. తల్లికి వందనం పథకం కింద ప్రతి కుటుంబంలో పిల్లలకు ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు అందిస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ఓటరులను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ నియోజవర్గం అధ్యక్షుడు వతన్ సలీం, టిడిపి సీనియర్ నాయకుడు వతన్ సాలార్, ఎద్దుల లక్ష్మి ప్రసాద్, మాచి కౌన్సిలర్ ఖాదర్ మోదిన్, రషీద్, గఫార్(రాజు) న్యూ ఆంధ్ర ముబారక్, అతావుల్లా, సగీర్, ఇలా ఈ అమీర్ భాష, ఇలాహి, అమీర్ భాష, టిడిపి శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీసులు అదుపులోకి 8 మంది జూదరులు



రాయల్ జర్నలిజం ( జే. పంగులూరు ) ఏప్రిల్ 20 : పేకాట ఆడుతున్న 8 మంది జూదరులను అదుపులోకి తీసుకున్నట్లు రేణింగవరం ఎస్సై కే.కే. తిరుపతిరావు శనివారం తెలిపారు. మండలంలోని బూద వాడ ఎస్సీ కాలనీలో పేకాట ఆడుతున్న సమాచారం తెలుసుకున్న తాము, శనివారం సాయంత్రం పేకాట శిబిరంపై దాడి చేసి ఎనిమిది మందిని అదుపులో తీసుకున్నట్టు చెప్పారు. వీరి నుండి 3,920 రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. మండలంలో ఎవరైనా పేకాట ,కోడిపందాలు, అక్రమంగా మద్యం అమ్ముతూ బెల్ట్ షాపులు నిర్వహించిన , అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన సంబంధిత వ్యక్తులపైన కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## జగన్ పాలనలో యువతకు పెద్దపీట

### కాటిమాయకుంట హరిజనవాడలో 40 మంది పార్టీలో చేరిక



రాయల్ జర్నలిజం( లక్కిరెడ్డిపల్లె ) ఏప్రిల్ 20 :జగన్ పాలనలో యువతకు పెద్దపీట వేశారనిఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారంరాయచోటి మండలం కాటిమాయకుంట హరిజనవాడలో 40 మందికి పైగా యువకులు టి డి పి, జనసేన పార్టీలను వీడి వైఎస్ఆర్ సిపి లో చేరారు. పార్టీలో చేరిన వారికి శ్రీకాంత్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూజగన్ పాలనలో పేదలకు, అన్ని వర్గాలకు మేలు జరిగిందన్న నమ్మకంతోనూ, రాయచోటి ప్రాంతం అభివృద్ధి చెందుతున్న ఆలోచనలతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి వలసలు అధికమవుతున్నాయన్నారు. పార్టీలో చేరిన వారికి తగిన గౌరవం, గుర్తింపు ఇస్తామన్నారు. ముఖ్యంగా యువత అభివృద్ధికి జగన్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ఏకకాలంలో 1.50 లక్షల మందికి సచివాలయాలలో శాశ్విత ఉద్యోగాలు,వైద్య ఆరోగ్య శాఖలో 50 వేలు ఉద్యోగాలను జగన్ ప్రభుత్వం నియామకాలు చేపట్టిందన్నారు .పార్టీలో చేరిన వారిలో బుసపోగుల వెంకట రమణ,శివ,మనోహర్,గంపాల చింటు, మహేష్, రెడ్డెయ్య, హరిజన్, నాగేంద్ర,సాయి, రెడ్డిశేఖర్, పురుషోత్తం,అందాల శివ తదితరులు ఉన్నారు. కాటిమాయకుంట కస్పాలో మధు కుటుంభం వైఎస్ఆర్ సిపిలో చేరింది.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఏపీలో తీవ్ర వడగాల్పులు: అప్రమత్తంగా ఉండక తప్పదు

అమరావతి :ఏపీలో ఎండలు మండిపోతున్నాయి. ఉక్కపోత జనాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. నడి వేసవి రాకముందే రోళ్లు పగిలేలా ఎండలు కాస్తోన్నాయి. ఫలితంగా ప్రజలు రోడ్ల మీదికి రావాలంటే హడలిపోయే పరిస్థితి నెలకొంది.ఇది ఇప్పట్లో ఆగేలా కనిపించట్లేదు. ముమ్ముందు ఎండ తీవ్రత మరింత పెరిగే అవకాశాలు లేకపోలేదు.ఇప్పటికే పలు ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రత దిమ్మతిరిగేలా చేస్తోంది. ఇదే తరహా వాతావరణం మరి కొన్నిరోజుల పాటు కొనసాగుతుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తోన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోనూ పగటి ఉష్ణోగ్రత భారీగా నమోదవుతుందని, వడగాల్పులు వీస్తాయని స్పష్టం చేస్తోన్నారు.పెరుగుతున్న ఎండలకు వడగాల్పులు తోడు కానున్నాయి. వేడి గాలులు మరింతగా జనాన్ని ఇబ్బందులకు గురి చేస్తోన్నాయి. నేడు రాష్ట్రవ్యాప్తంగా 55 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 197 మండలాల్లో ఓ మోస్తరు వడగాలులు వీచే అవకాశం ఉంది. రేపు 44 మండలాల్లో తీవ్ర వడగాల్పులు,165 ఓ మోస్తరు వడగాలులు వీస్తాయని ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు.నేడు శ్రీకాకుళం- 11, విజయనగరం- 23, పార్వతీపురం మన్యం- 15, అనకాపల్లి- 6 మండలాల్లో తీవ్రవడగాల్పులు వీచే అవకాశం ఉందని చెప్పారు. ప్రజలు ఎండలో బయటకి వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్త చర్యలను తీసుకోవాలని సూచించారు.

# భారీ వర్షం - వాతావరణ శాఖ బిగ్ అలర్ట్..!



హైదరాబాద్ : రికార్డు ఉష్ణోగ్రతల వేళ కాస్త ఉపశమనం లభించింది. హైదరాబాద్ తో పాటుగా తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షం కురుస్తోంది. హైదరాబాద్ లో పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తోంది.అదిలాబాద్ జిల్లాలో పంట నష్టం జరిగింది. భారీ వర్షంతో నగరంలో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ఇదే సమయంలో వాతావరణ శాఖ రానున్న మూడు రోజులకు సంబందించి కీలక సమాచారం అందించింది.

**హైదరాబాద్ లో వర్షం :** హైదరాబాద్ లో వర్షం కురుస్తోంది. నిజామాబాద్ లో పలు మండలాల్లో పంట నష్టం జరిగింది. నగరంలోని కొత్తపేట, సరూర్‌నగర్, నాగోల్, చైతన్యపురి, చంపాపేట, సైదాబాద్, శంషాబాద్, ఆదిబట్ల, చార్మినార్, నాంపల్లి, మలక్‌పేట్, దిల్‌సుఖ్‌నగర్, వనస్థలిపురం, కాచిగూడ, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, అశోక్‌నగర్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, జల్‌పల్లిలో వర్షం కురుస్తున్నది.ఆకాశం మేఘావృతమై ఉన్నది. శనివారం ఉదయం నుంచి చల్లని గాలులు వీస్తుండటంతో వడగాల్పులతో సతమతమవుతున్న నగర ప్రజలు ఊపిరిపీల్చుకుంటున్నారు. అదే సమయంలో రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

**మరో రెండు రోజులు :** వడగాలులు, ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. శుక్రవారం రాష్ట్రంలోనే అత్యధికంగా మంచిర్యాలలో 45.2 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. రాష్ట్రంలోని నగరాలు, పట్టణాల్లో మధ్యాహ్నం వేళ రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. కొన్ని ప్రాంతాల్లో కర్ఫ్యూ వాతావరణం కనిపించింది.రాష్ట్రంలో శుక్రవారం ఒక్కరోజే వడదెబ్బ సోకి ఐదుగురు వ్యక్తులు మృత్యువాత పడ్డారు. రాబోయే రోజుల్లో గరిష్ఠంగా 2 నుంచి 3 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. కాగా, తాజా అంచనాల మేరకు ఈ నెల 22, 23 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది.

**వాతావరణ శాఖ హెచ్చరిక :** మరో వైపు పలు జిల్లాల్లో ఉరుములు మెరుపులతో పాటు- గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది. పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలెర్ట్ ను జారీ చేసింది. శనివారం ఆదిలాబాద్, కొమరంబీం ఆసీఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్దిపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూలు, నారాయణపేట జిల్లాల్లో వడగాల్పులతోపాటు అక్కడదక్కడా వర్షాలు కురుస్తాయని తెలిపింది.రాబోయే రెండు రోజుల్లో కూడా పగటి ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాబోయే రోజుల్లో గరిష్ఠంగా 2 నుంచి 3 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పెరుగుతాయని హెచ్చరించింది.

# అభ్యర్థుల మార్పు పై చంద్రబాబు కీలక నిర్ణయం - ఆ నేతలకు పిలుపు..!



అమరావతి : ఏపీలో ఎన్నికల ఘట్టం కీలక దశకు చేరింది. నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. ఈ సమయంలో టీడీపీ అభ్యర్దుల మార్పు పై చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు.ఉండి నుంచి రఘురామ రాజు పోటీకి లైన్ క్లియర్ అయింది. రామరాజుకు చంద్రబాబు నుంచి పిలుపు అందింది. దెందులూరు నుంచి చింతమనేని పోటీ పైన స్పష్టత వచ్చింది. ఇదే సమయంలో చిత్తూరు, అనంత జిల్లాల్లో రెండు సీట్ల మార్పు ఖాయంగా కనిపిస్తోంది.

**అభ్యర్దుల మార్పు :** అటు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుండగా..ఇటు చంద్రబాబు అభ్యర్దుల మార్పు కసరత్తు చేస్తున్నారు. ఉండి సీటు పైన కొంత కాలంగా కొనసాగుతున్న సస్పెన్స్ కు చంద్రబాబు ముగింపు పలుకుతున్నారు. టీడీపీలో చేరిన రఘురామ రాజుకు ఉండి సీటు ఖాయమైంది. ఈ రోజు అధికారికంగా ప్రకటన చేయనున్నారు.ఇక్కడ నుంచి ఇప్పటికే టీడీపీ అభ్యర్దిగా ప్రకటించిన రామారాజును తనను కలవాల్సిందిగా చంద్రబాబు సూచించారు. రామారాజుకు పశ్చిమ గోదావరి జిల్లా పార్టీ అధ్యక్షుడిగా నియమించాలని నిర్ణయించారు. అయితే, ఇప్పటికే రామరాజు అనుచరులు ఆందోళన చేస్తున్నారు. చంద్రబాబును కలుస్తున్నాని..తన మద్దతుదారుల అభీష్టం మేరకే తన నిర్ణయం ఉంటుందని రామరాజు చెబుతున్నారు.

**ఉండిలో రాజుల వార్ :** ఇప్పటికే ఉండి నుంచి మాజీ ఎమ్మెల్యే వెంకట శివరామ రాజు స్వతంత్ర అభ్యర్దిగా బరిలో ఉన్నారు. దీంతో రఘురామకు సీటు అధికారికంగా ప్రకటిస్తే రామరాజు నిర్ణయం ఏంటనేది ఆసక్తి కరంగా మారుతోంది. అటు దెందులూరు పైన ఇప్పటి వరకు సస్పెన్స్ కొనసాగింది. బీజేపీకి కేటాయించిన అనపర్తి సీటు తిరిగి టీడీపీకి ఇవ్వాలంటే తమకు దెందులూరు సీటు ఇవ్వాలని బీజేపీ ప్రతిపాదించింది.అయితే, రెండు పార్టీల నేతల చర్చల తరువాత తంబళ్లపల్లె సీటు బీజేపీకి ఇచ్చేందుకు అంగీకరించినట్లు తెలుస్తోంది. దెందులూరు నుంచి చింతమనేని ప్రభాకర్ పోటీకి పార్టీ నాయకత్వం అనుమతిచ్చింది. ఇక, పాడేరు సీటు విషయంలోనూ మార్పు ఖాయమని తెలుస్తోంది.

**చంద్రబాబు నిర్ణయం :** నెల్లూరు పార్లమెంట్ పరిధిలోని కందుకూరు సీటు విషయంలోనూ టీడీపీలో వివాదం కొనసాగుతోంది. ఇప్పటికే అక్కడ ఇంటూరు నాగేశ్వరరావును పార్ట అభ్యర్దిగా ప్రకటించింది. అయితే, రెబల్ గా ఇంటూరు రాజేశ్ పోటీ చేస్తున్నారు. టీడీపీకి చెందిన కీలక నేత దివి శివరాం తన మద్దతు రాజేశ్ కు ఉంటుందని ప్రకటించారు.ఇదే జరిగితే నెల్లూరు ఎంపీ స్థానం పైన ప్రభావం ఉంటుందని టీడీపీ నేతల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. దీంతో..టీడీపీ ముఖ్య నేతలు రాజీకి రంగంలోకి దిగారు. అదే విధంగా అనంతపురంలోనూ రెండు సీట్లలో మార్పు ఉంటుందని తెలుస్తోంది. నామినేషన్లు కొనసాగుతుండటంతో వెంటనే అభ్యర్దుల మార్పు అంశం తేల్చాలని చంద్రబాబు భావిస్తున్నారు.

# టీడీపీ ప్లాన్ బీ- వంగవీటి రాధాకు టికెట్?



అమరావతి : మేమంతా సిద్ధం బస్సు యాత్ర సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై విజయవాడలో చోటు చేసుకున్న రాయి దాడి అనంతరం అనూహ్య పరిణామాలు సంభవిస్తోన్నాయి. ఈ దాడి తరువాత తెలుగుదేశం పార్టీ ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటోంది. సార్వత్రిక ఎన్నికలు సమీపించిన వేళ.. ఆత్మరక్షణలో పడింది. ఈ దాడి వెనుక పార్టీ సీనియర్ నాయకుడు, విజయవాడ సెంట్రల్ అభ్యర్థి బోండా ఉమా మహేశ్వరరావు ప్రమేయం ఉందంటూ నిర్ధారించింది సిట్. నిందితులను అరెస్ట్ చేసిన అనంతరం చేపట్టిన విచారణ సందర్భంగా ఆయన పేరు వెలుగులోకి వచ్చింది. దీనితో ఆయనను అరెస్ట్ చేసే అవకాశాలు లేకపోలేదు.వైఎస్ జగన్‌పై దాడి కేసు ఘటనను కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు ఇప్పటకే తీవ్రంగా పరిగణనలోకి తీసుకున్నారు. ఈ కేసులో బోండా ఉమా ప్రమేయం ఉన్నట్లు తేలితే చర్యలు తీసుకోవచ్చని చెబుతున్నారు. బోండా ఉమా అరెస్టయితే- విజయవాడ సెంట్రల్ అభ్యర్థిని మార్చాల్సిన అవసరం తెలుగుదేశం పార్టీకి ఏర్పడటం ఖాయంగా కనిపిస్తోంది.బోండా ఉమాను మార్చాల్సి వస్తే ప్లాన్ బీని సిద్ధం చేసుకుంది తెలుగుదేశం పార్టీ. ఆయనకు బదులుగా వంగవీటి రాధాకృష్ణకు టికెట్ ఇవ్వాలని భావిస్తోంది. ఇప్పటికే బోండా తన నామినేషన్ పత్రాలను సైతం దాఖలు చేసిన విషయం తెలిసిందే. నామినేషన్ పత్రాలను దాఖలు చేయడానికి ఈ నెల 25వ తేదీ వరకు గడువు ఉంది. అలాగే 29వ తేదీ వరకు నామినేషన్లను ఉపసంహరించుకోవచ్చు. ఈలోగా బోండా ఉమా అభ్యర్థిత్వాన్ని మార్చాల్సి వస్తే ఆయన దాఖలు చేసిన నామినేషన్ పత్రాలను ఉపసంహరించుకుని వంగవీటి రాధాతో 25వ తేదీలోగా నామినేషన్ వేయించాలని టీడీపీ ప్లాన్ బీగా పెట్టుకున్నట్లు చెబుతున్నారు. ఇదంతా కూడా వైఎస్ జగన్‌పై దాడి ఘటన కేసు పురోగతి, బోండా ఉమా అరెస్ట్, ఈసీ తీసుకునే చర్యల మీద ఆధారపడి ఉన్నాయి.గతంలో విజయవాడ సెంట్రల్ నుంచి అసెంబ్లీకి పోటీ చేశారు వంగవీటి రాధా. ఓడిపోయారు. 2009లో ప్రజారాజ్యం తరఫున పోటీ చేశారు గానీ అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి మల్లాది విష్ణు చేతిలో పరాజయం పాలయ్యారు. ఇప్పుడు మరోసారి ఆయనకు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లభిస్తుందా? లేదా? అనేది ఆసక్తి రేపుతోంది.

# గుంటూరు వెస్ట్ నేతలు ఇచ్చిన షాక్‌కి టీడీపీ గిలగిలా..?

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది. ఈ నేపథ్యంలో కొంతమంది పార్టీ నేతలు ఆయా అధినేతలకు గట్టి షాక్‌లు ఇస్తున్నారు. కీలకంగా ఉన్న నేతల అనూహ్యంగా పార్టీలు మారుతూ చాలా నష్టం కలిగిస్తున్నారు.ఈ ఎన్నికల్లో తాజాగా టీడీపీ పార్టీకి షాక్ తగిలింది. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో పలువురు టీడీపీ నేతలు యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ (వైఎస్ఆర్‌సీపీ)లోకి జంపు చేశారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజినీ నేతృత్వంలో ఈ నేతలు వైఎస్సార్‌సీపీలోకి చేరారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొత్త సభ్యులకు లాంఛనంగా కండువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు. రీసెంట్‌గా జగన్ కాకినాడ జిల్లా రాజానగరం నియోజకవర్గం ఎస్టీ.రాజపురం “మేమంతా సిద్ధం” బస్సు యాత్ర చేపట్టారు. అయితే ఇక్కడే రాత్రి బస చేసిన ప్రాంతంలో, నమోదు కార్యక్రమంలో ఈ చేరికలు జరిగాయి. టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీకి మారిన ప్రముఖ వ్యక్తులు మాజీ కార్పొరేటర్ ఎస్. కే సైదా, మొండి బండ సంఘం జిల్లా అధ్యక్షుడు పి.కృష్ణ, టీడీపీ గుంటూరు జిల్లా ఉపాధ్యక్షుడు మేకల మాధవయ్యయాదవ్.ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాలో ఉన్న గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుండి గత 2019అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి మద్దాలి గిరిధరరావు గెలుపొందారు. గిరిధరరావు 71,864 ఓట్లు సాధించి, 67,575 ఓట్లతో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి చంద్రగిరి యేసురత్నంపై విజయం సాధించారు. నియోజకవర్గంలో మొత్తం 265,258 మంది ఓటర్లు ఉన్నారు. ఇటీవలి చేరికలు రెండు పార్టీల విజయవకాశాలను ప్రభావితం చేస్తూ, ఈ ప్రాంతంలో రాజకీయ దృశ్యాన్ని మార్చేశాయని చెప్పుకోవచ్చు.ఇకపోతే పవన్ కళ్యాణ్ తనకు ఇచ్చిన 25 సీట్లలో సొంతంగా అభ్యర్థులను నిలబెట్టుకోలేక సతమతమవుతున్నాడు. ఆయన ఎమ్మెల్యే సీట్లను అమ్ముకుంటున్నాడని ఆరోపణలు కూడా వస్తున్నాయి. బీజేపీతో కలిసి టీడీపీపార్టీ తనకు తానే చేటు చేస్తుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఈసారి టీడీపీకి బాగానే ఎదురు దెబ్బలు తగులుతున్నాయి.

# అమరరాజా ఇన్‌ఫ్రాకు గ్రీన్‌కో సౌరవిద్యుత్తు కాంట్రాక్టు

హైదరాబాద్: గ్రీన్‌కో గ్రూపు నుంచి 700 ఎండబ్ల్యూపీ (మెగావాట్ పీక్) సోలార్ బీఓఎస్ (బ్యాలెన్స్ ఆఫ్ సిస్టమ్) కాంట్రాక్టును అమరరాజా గ్రూపు దక్కించుకుంది.కర్నూలు జిల్లా ఉయ్యాలవాడ వద్ద 2,200 ఎకరాల విస్తీర్ణంలో అతిపెద్ద సౌర విద్యుత్తు ప్రాజెక్టును గ్రీన్‌కో గ్రూపు ఏర్పాటు చేయనుంది. దీనికి సంబంధించి 700 ఎండబ్ల్యూపీ సోలార్ బీఓఎస్ (బ్యాలెన్స్ ఆఫ్ సిస్టమ్) కాంట్రాక్టు అమరరాజా గ్రూపు సంస్థ, అమరరాజా ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ (ఏఆర్ఐపీఎల్)కు లభించింది. దీంతో తమ చేతిలో ఉన్న ఆర్డర్ల విలువ రూ.1,516 కోట్లకు పెరిగినట్లు అమరరాజా ఇన్‌ఫ్రా వెల్లడించింది. ఈ కాంట్రాక్టులో భాగంగా ఇంజినీరింగ్, సేకరణ, నిర్మాణ పనులను అమరాజా ఇన్‌ఫ్రా నిర్వహిస్తుంది. నిరంతరం శ్రమించి పునరుత్పాదక ఇంధన విభాగంలో తాము విస్తరిస్తున్నట్లు, గ్రీన్‌కో కాంట్రాక్టు దక్కడం దీనికి నిదర్శనమని ఏఆర్ఐపీఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విక్రమాదిత్య గౌరినేని అన్నారు.

# రాహుల్ వ్యాఖ్యలను ఖండించిన బృందాకరత్




న్యూఢిల్లీ : కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌పై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రకటనను ఉపసంహరించుకోవాలని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకరత్ కోరారు.ఈ అంశంలో కాంగ్రెస్ అధిష్టానం జోక్యం చేసుకోవాలని సూచించారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలు అనైతికం, దిగ్భ్రాంతికరం, సిగ్గుచేటని అన్నారు. శుక్రవారం కొచ్చిలో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.కేరళలోని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వానికి నేతృత్వం వహిస్తున్న విజయన్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) చర్యలు తీసుకోవాలని వ్యాఖ్యానించడం కాంగ్రెస్ నేతకు తగదని అన్నారు. ముఖ్యంగా ప్రతిపక్షనేతలు లక్ష్యంగా కేంద్ర దర్యాప్తు సంస్థలు ఇడి, ఆదాయపన్ను శాఖ (ఐటి), సిబిఐ దాడులు చేస్తున్న సమయంలో రాహుల్ వ్యాఖ్యలు ఆక్షేపణీయమని ఆమె అన్నారు.దేశంలో లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న సమయంలో ఇద్దరు ముఖ్యమంత్రులను (కేజ్రీవాల్, హేమంత్ సోరెన్) ఇడి అరెస్ట్ చేయడాన్ని గతంలో సిపిఎం ఖండించిందని బృందాకరత్ పేర్కొన్నారు. అలాగే పార్లమెంట్ నుండి రాహుల్ గాంధీని బహిష్కరించడం, కాంగ్రెస్ ఖాతాలను ఫ్రీజ్ చేయడం, గాంధీ కుటుంబం మొత్తాన్ని అవినీతిపరులను చేసే యత్నాలను సిపిఎం తీవ్రంగా వ్యతిరేకించిందని గుర్తు చేశారు. గాంధీ కుటుంబసభ్యులను అరెస్ట్ చేయాలని సిపిఎం ఎప్పుడూ డిమాండ్ చేయలేదని స్పష్టం చేశారు. సిపిఎం సూత్రప్రాయమైన నిబంధనలకు కట్టుబడి, స్థిరమైన వైఖరిని అవలంబించిందని ఆమె అన్నారు.ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, జార?ండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ల అరెస్టును ఇండియా కూటమి సంయుక్తంగా ఖండించిందన్నారు. ఇండియా కూటమి నేత అయిన రాహుల్ గాంధీ వ్యాఖ్యలు ఆందోళనకరమని అన్నారు. ఈ అంశాన్ని కాంగ్రెస్ అధిష్టానం పరిశీలించాలని ఆమె కోరారు. దేశంలో ప్రతిపక్ష పార్టీలు లేకుండా చేసేందుకు మోడీ ప్రభుత్వం అన్ని అధికారాలను వినియోగిస్తోందని మండిపడ్డారు. రాజ్యాంగ విలువలను కాపాడేందుకు, బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌ల నుండి దేశాన్ని కాపాడేందుకు సిపిఎం ఇండియా కూటమిలో చేరాలని నిర్ణయించుకుందని అన్నారు.విచారణ జరుగుతున్న సమయంలో విజయన్ కుమార్తె వీణ అంశంపై రాహుల్ వ్యాఖ్యానించడం సరికాదని బృందాకరత్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల కోసం పార్లమెంటులో తమ గళాన్ని వినిపించడంలో యుడిఎఫ్ ఎంపిలు విఫలమయ్యారని మండిపడ్డారు.

# పోస్టల్ బ్యాలెట్ జారీలో సందిగ్ధత తొలగించాలి - సిఇఒకు బొప్పరాజు వినతి



అమరావతి :పోస్టల్ బ్యాలెట్ జారీ ప్రక్రియలో అధికారుల మధ్య నెలకొన్న సందిగ్ధత తొలగిస్తూ స్పష్టమైన సూచనలు చేయాలని ఎన్నికల కమిషన్‌కు ఏపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, ఎపిజెఎసి అమరావతి విజ్ఞప్తి చేసింది.ఈ మేరకు సిఇఒ ముఖేష్‌కుమార్ మీనాను ఎపిజెఎసి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు నేతృత్వంలో ప్రతినిధుల బృందం పలిశెట్టి దామోదర్, కె రమేష్‌కుమార్, వివి మురళీకృష్ణనాయుడు కలిసి వినతిపత్రం అందజేశారు. రానున్న సాధారణ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది, అధికారులపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని, అవి నిరూపణ కాకపోయినప్పటికీ నిజాయతీగా పనిచేసే ఉద్యోగుల్లో ఆత్మస్థైర్యం కోల్పోయే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్లను వారి సొంత నియోజకవర్గంలో ఏర్పాటు చేసి ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఓటు వేయానికి వీలుగా మే నెల మొదటి వారంలో స్పెషల్ క్యాజువల్ లీవ్‌ను ప్రకటించి, వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకునే అవకాశం కల్పించాలని సిఇఒను కోరారు.

# భారీగా తగ్గిన టెస్లా కార్ల ధరలు




అమరావతి : ఈవీ దిగ్గజ సంస్థ టెస్లా కార్ల ధరలను తగ్గించినట్లు తన అధికారిక వెబ్‌సైట్ ద్వారా తెలిసింది. సంస్థ తయారుచేసిన మోడల్ వై, ఎక్స్, ఎస్ వాహనాల ధరలను తాజాగా 2,000 అమెరికన్ డాలర్లు(రూ. 1.66లక్షలు) చొప్పున తగ్గించినట్లు పేర్కొంది.టెస్లా ధరలు తగ్గించిన అనంతరం మోడల్ బేస్ వేరియంట్ ధర రూ. 35లక్షలు, ప్రీమియం మోడళ్ల ధర రూ. 40లక్షలు-రూ. 43లక్షలు చేరుకున్నట్లు తెలిసింది. మోడల్ ప్రైమరీ ఎడిషన్ రూ. 60లక్షలు, ప్లాయిడ్ వేరియంట్ ధర రూ. 73లక్షలకు చేరింది. మోడల్ %శ% బేస్ వేరియంట్ ధర రూ. 65లక్షలు, ప్లాయిడ్ వేరియంట్ ధర రూ. 77లక్షలుగా ఉంది.

**పర్యటన వాయిదా..**

టెస్లా చీఫ్ ఎలాన్ మస్క్ ఈ నెలలో భారత్‌లో పర్యటించనున్నారనే వార్తలు ఇటీవల వైరల్‌గా మారాయి. ఈమేరకు వీటిని ధ్రువీకరిస్తూ మస్క్ ట్విటర్ వేదికగా స్పందించారు. అయితే తాజాగా ఆ పర్యటనను వాయిదావేయబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఏప్రిల్ 23న అమెరికాలో టెస్లా ఇన్వెస్టర్ల సమావేశం ఉండడంతో ఈ పర్యటన వాయిదా పడిందని కొన్ని మీడియా సంస్థల్లో కథనాలు వస్తున్నాయి. అయితే ఈమేరకు కంపెనీ వర్గాల నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.మస్క్ భారత్‌లో రూ. 16 వేలకోట్లు పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. టెస్లా కంపెనీను భారత్‌లో ప్రవేశించేలా చేసేందుకు నిబంధనల్లో మార్పులు తీసుకురావాలని మస్క్ గతంలో ప్రధానితోపాటు ఇతర కేంద్రమంత్రులు, అధికారులతో సమావేశమైన సంగతి తెలిసిందే. విదేశీ కంపెనీలు భారత్‌లో ప్రవేశించేందుకు లైన్‌క్లియర్ చేస్తూ కేంద్రం కొత్త ఈవీపాలసీను రూపొందించింది. ఈ మేరకు కేంద్రం ఇటీవల ఆటోమొబైల్ తయారీ కంపెనీల అభిప్రాయాలను సైతం తీసుకున్నట్లు ప్రకటించింది.

# Uddhav Thackeray tells Muslim delegation secularism at stake



This time, it wasn't a sea of saffron, but white kurtas and beards that descended on Matoshree.About 60 Muslims from Jogeshwari and Versova met Shiv Sena (UBT) chiefUddhav Thackerayon Thursday.The meeting, an initiative of Jogeshwari corporator Raju Pednekar, saw an interesting exchange of views.Thackeray made it clear that he was a Hindu, but his Hindutva wasn't that of the BJP, related RTI activistMansoor Darvesh. “We believe in insaniyat [humanity]; in taking everyone along,” the former CM said.This election was to save the Constitution and secularism, he told the delegation.He reminded the Muslims that his father Sena chiefBal Thackerayhad permitted a Sunni ijtema to be held just behind his house when the Sena was in power in 1997. The Intelligence Bureau had cautioned Thackeray then, saying it could be dangerous, given the historical animosity between him and Muslims. However, the Sena founder had dismissed their fears. On their part, the Muslims told him that they appreciated his work during COVID, and also his refusal to compromise with the BJP. “Sanjay Raut even went to jail, but you didn't bend,” businessman Iqbal Chunawala told him.Riyaz Bhamla, businessman and social worker, thanked Thackeray for sanctioning funds for the upgradation of theOshiwara municipal maternityhome, a project taken up by Pednekar. As CM, Thackeray had inaugurated the project.“The new hospital will be a boon to us,” Bhamla told him.There were some issues that the delegation raised with him: the lack of Muslim candidates this time (“You should have come earlier,” was the reply); the fear that Sena candidates for whom the Muslims would campaign would later defect to the BJP (“I'll make them take a vow in public that they won't”); the absence of Sena programmes in Muslim areas (“I'll set up a committee for this”).Thackeray turned down their request to hold a rally in Jogeshwari for his candidate Amol Kirtikar, saying he was to tour the state, but assured them that his son Aaditya would come to the area.He asked the delegation to attend the last rally of the MVA which would be held in Mumbai on May 17.Incidentally, Amol Kirtikar is the son of Gajanan Kirtikar, whose name featured in the Srikrishna Commission report on the 92-93 riots. Kirtikar had led a rally to the police station which later turned violent, according to the Commission's report, which described this as the first major violent incident of the 1993 phase of the riots in Jogeshwari.In 2008, Kirtikar was acquitted by a special court handling riots cases.But none of this featured in Thursday's meeting.The delegation was charmed by the former CM's “humility”. “He listened to us carefully,” said Bhamla. Darvesh told him, “Election or no election, we must keep meetin g.”Chunawala recalled the time when a Sena mayor was elected with the help of the Muslim League in 1973. “It seems those days are back,” he told Thackeray. The latter responded by saying that wherever he travels, he finds Muslims supporting him wholeheartedly.

# Sharp fall in Indian tourists to Maldives amid 'India Out' campaign

